50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం
Regd. No. H. NL 18. విడిప్రతి 50 పైసలు శుక్రవారం 30-3-1979

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగ్లేళ్లు మరియు రేకులు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలకు విచ్చేయండి.

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-1 ఫోను : 2017

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 12

To Start Industries
For Project Reports
For Technical know how
Contact :
'INNOVATIONS'
9 A, M. T. H. Road,
MADRAS - 49
Phone. PP 662868

రాజీనామాలు- పునర్నిర్మాణాలు- రకరకాల వదంతులు!

....ఇంటిలోనిపోరు ఇంతింతకాదయా అన్నాడు వేమన. అసమ్మతివాదులంటూ లేరు అని ధీమాగా చెప్పుకోగలుగుతుండిన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి ఇంటి పోరు ప్రారంభమైంది. అది బయటపడకుండా వుండాల్సేకాని, ఒకసారి ప్రారంభమైన తర్వాత పెద్దది కావడానికి, సవాల్‌గా పరిణమించడానికి, తలనొప్పి కల్గించడానికి ఎక్కువకాలం పట్టదు.



కర్రకు పనికల్పిస్తారా!

మనరాష్ట్రంలో అసంతృప్తివర్గమంటే ఇప్పటివరకు రాజమల్లు–జగన్నాథరావు–కేశవరావు త్రయంమాత్రమే. ముఖ్యమంత్రి మీద ఎవ్వరు దండెత్తినా ఈ ముగ్గురు తప్ప, మరోకపేరు వినపడేదికాదు. అటువంటిది ఈనాడు అసమ్మతి సంఖ్య పెరిగిపోయింది. సంఖ్యాసంగతి చెప్పలేము; ముప్పైమ్ అంటారు, యాభై అంటారు; పరీక్షా సమయం వచ్చినపుడుకాని సికరమైన సంఖ్య ఎంతైంది తేలదు.

ముసుగులో వున్న అసంతృప్తివాదులు ముందుకు రావడానికి వీలు కల్గించింది గోకా రామస్వామిగారి రాజీనామా. రామస్వామి రాజీనామా, రామస్వామి చేసిన ఆరోపణలు అసమ్మతి వర్గీయులకు శిబంది వలె వుపయోగపడుతున్నాయి. వాటిని ముందు పెట్టుకొని ముఖ్యమంత్రితో బహిరంగ పోరాటానికి సిద్ధమవుతున్నారు అసమ్మతివాదులు. రామస్వామి తనకై తాను రాజీనామా చేసినట్లు ఎవ్వరూ భావించడంలేదు; చెన్నారెడ్డి వ్యతిరేకులకు ఒక సాధనంగా, ఆయుధంగా ఆయన వుపయోగపడ్డా. రాజీనామాకు మూడు నాలుగు రోజుల ముందుకూడా రామస్వామికి ఆ ఆలోచన వున్నట్లులేదు. నాలుగు రోజుల ముందు ఈ విలేఖరి రామస్వామితో మాట్లాడడం తటస్థించింది. కృష్ణాపట్నం రేవులరేవుగా అభివృద్ధి గావించబడే విషయం అడిగితే, అది తప్పక తీసుకోబడుతుందని, ఎనిమిదికోట్లరూపాయలతో అది అభివృద్ధిగావించబడుతుందని చెప్పారు. తాను ఢిల్లీ పోతున్నానని, తిరిగివచ్చిన తర్వాత వివరాలుచెప్పగలనని, తాను త్వరలో కృష్ణాపట్నం సందర్శించగలననికూడా ఆయనన్నారు. అటువంటి రామస్వామి హఠాత్తుగా మంత్రిగా వైదొలగారంటే, ఆ స్వల్పవ్యవధిలో ఏకో పెద్దకుట్రే జరిగివుండాలి. హైదరాబాదులో ఏ రహస్యకార్యకలాపం జరిగినా, ముఖ్యమంత్రికి క్షణంలో తెలుస్తుంది. కాని రామస్వామి రాజీనామామాత్రం ముఖ్యమంత్రికి ముందుగా తెలిసినట్లులేదు; అది ఆయనకూ పిడుగులాంటి వార్తే అయింది. రామస్వామి [illegible] అనుకొని రాజీనామా ఇవ్వలేదు. హైదరాబాదులోని ముఖ్యమంత్రి వ్యతిరేకులైన వెంగళరావు గారివంటి నాయకులందరితో మంతనాలు జరిపి, ఆ తర్వాతే రాజీనామాపత్రం సమర్పించారు. అంటే రాజీనామా [illegible] కంతోనో, ఆత్మాభిమానం కోసమో, చెన్నారెడ్డి 'అవినీతి'ని ఓర్చుకోలేకనో కాదనేది స్పష్టం. ఇది ముఖ్యమంత్రి వ్యతిరేకులు పేల్చిన మొదటి టపాకాయ అని భావించడం పొరపాటుకాదు.

—కొరవ 7వ పేజీలో

ఏ. సి. జయంతి వేదిక



17 తేది నెల్లూరులో ఏ. సి. జయంతి వేదిక మీద ముందు వరుసలో– ఆర్. ఎల్. రెడ్డి, కె. వి. రఘునాథరెడ్డి, కేంద్రమంత్రి హెచ్. ఎన్. బహుగుణ, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి. వెనుక వరుసలో– ఆనం వెంకటరెడ్డి, కోరాబత్తిన చిన్నయ్య, జి. సి. కొండయ్య.



సప్తగిరి లాడ్జి

ట్రంకురోడ్డు,
నెల్లూరు

నూతన సంవత్సర శుభాకాంక్షలతో



తే 6-4-79 ది
శుక్రవారం

రాత్రి
8.00 గంటలకు

జిల్లా కలెక్టరు
శ్రీ టి. గోపాలరావు
I. A. S. గారిచే

ప్రారంభోత్సవం
జరుపబడును

★

ఫోన్లు : 2100
2200

ప్రొప్రైటర్ :
కె. సత్యనారాయణ

చావు బ్రతుకులమధ్య భుట్టో!

పాకిస్థాన్ మాజీ ప్రధాని భుట్టో చావుబ్రతుకుల మధ్య దుర్భరమైన యాతన అనుభవిస్తూ జైలు జీవితాన్ని గడుపుతున్నారు. అతనికి మానసికమైన ఈ చిత్రహింస తప్పుతుందా? తిరిగి జైలు జీవితం సంప్రాప్తమవుతుందా? సందిగ్ధంలో వుంది పరిస్థితి.

తన రాజకీయ విరోధి నొకరిని హత్య చేయించాడనే ఆరోపణమీద భుట్టోకు హైకోర్టు ఉరిశిక్ష విధించింది. అప్పీలులో ఆ శిక్షను సుప్రీంకోర్టు ధృవపరిచింది. దయాభిక్ష కై భుట్టో ప్రాధేయపడి, సైనిక నియంత జియా ఉల్ హక్ కరుణిస్తే భుట్టో ప్రాణాలు దక్కుతాయి; లేకుంటే ఆయన ఉరి కంబానికి ఆహుతికాక తప్పదు: వారం రోజుల్లో ఈ అనిశ్చితస్థితి తేలుతుంది: ఫలితంగా భుట్టో అనుక్షణం మరణ వేదననుభవించాలి; సత్వరం ప్రపంచం నిర్ఘాంతపోయేలాగా జియా దయా దాక్షిణ్యాలకోసమై ఎదురుచూస్తూ వుండాలి.

భుట్టో క్షమాభిక్ష కోరుకునే ప్రశ్న లేదు; ఆ సంగతి ఆయన స్పష్టంగా ప్రకటించారు. క్షమాభిక్ష కోరడమంటే హంతకుడనని ఒప్పుకోవాలి. తాను నిర్దోషినని కోర్టులో వాదించుకున్న తాను, ఇప్పుడు నేరస్తుణ్ణని ఒప్పుకోవడం ఎట్లా అనేది భుట్టో సమస్య. అవసరార్థంగా అబద్ధం చెప్పుకోవచ్చు; కాని అహం అడ్డువస్తుంది. తాను మాజీ ప్రధాని; ప్రజానాయకుడు; అటువంటి తాను హంతకుడుగా చెప్పుకోవడం, జియాకు దాసోహం కావడంకంటే ప్రాణత్యాగం చేసి అమరజీవుడనిపించుకోవడం గౌరవప్రదం కాదా అనేది భుట్టో అభిప్రాయం. ఇతరులెవరైనా భుట్టోకు క్షమాభిక్ష కోరవచ్చు. కాని జియా మాత్రం అహంలో వెనుకంజవేస్తాడా? క్షమాభిక్ష కోరడం భుట్టోకు నామోషీ అయితే, కోరకుండా క్షమించడం తనకు అప్రతిష్ఠాకరం కాదా అని జియా మాత్రం అభిప్రాయపడడా? అందుచేత భుట్టో ప్రాణాలు ఈ ప్రతిష్ఠాసమస్య వల్ల చావుబ్రతుకుల మధ్య వ్రేలాడుతున్నాయా అనిపిస్తుంది.

భుట్టో మనకు మిత్రుడేమీకాదు; వెయ్యి సంవత్సరాలు యుద్ధం చేస్తానని ప్రగల్భాలు పలికిన పెద్దమనిషి. కాని శత్రువుకైనా ప్రాణహానిని సహించలేని సాత్వికతగల జాతి మనది. అందువల్లే భుట్టో ప్రాణాలు కాపాడవలసిందిగా మన రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రధాని మొరార్జీ, జయప్రకాష్ నారాయణ్ జనరల్ జియాకు విజ్ఞప్తి చేశారు. వారిది దాతృత్వం; అరవై కోట్ల భారతీయులందరి అభిమతం. ఒక్క భారతదేశమేకాదు. ప్రపంచ దేశాలన్నీ ఈ కసాయితనానికి స్వస్తి చెప్పవలసిందిగా జియాను కోరాయి. ముఖ్యంగా ముస్లిం దేశాలు, పాకిస్థాన్‌కు జియాకు సన్నిహితంగా వున్న దేశాలుకూడా భుట్టో ప్రాణభిక్షను అర్థించాయి. ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని కాదని, ప్రపంచ దేశాలన్నిటి అభిమతాన్ని తిరస్కరించి జియా ఆయనను నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తాడా? అతనిలోని మానవాంశ నిద్రలోనైనా మేల్కొని ఆ అనాగరిక పైశాచిక చర్యనుండి అతన్ని మరల్చదా? అదొక్కటే మిగిలివున్న ఆశాభావం!

భుట్టో హంతకుడోకాదో, అతని మీద ఆరోపణ వాస్తవమైనదోకాదో, కోర్టుతీర్పు నిష్పాక్షికమైనదోకాదో ఎవ్వరికీ తెలియదు. భుట్టో హత్య చేయించింది నిజమైనా, దాన్ని లోకం నమ్మదు. రాజకీయద్వేషంతో జియా అతన్ని అంతమొందిస్తాడనే అనుకోవటం ఉంది. ఆ అపవాదును జియా శాశ్వతంగా భరించవలసివుంటుంది. భుట్టో వివాదాస్పదుడు కావచ్చు; కాని అతని వెనుక ప్రజాకోటివున్నదనే సత్యాన్ని విస్మరించకూడదు. అటువంటి నాయకుణ్ణి బలిపీఠం ఎక్కిస్తే ప్రజలు ఊరుకుంటారా? ఆ ప్రజాశక్తిని సైనికబలం అణచగలుగుతుందా? ప్రజాక్రోధాన్ని జియా తట్టుకోగలుగుతాడా? సైన్యం ఏ రాజ్యాన్ని ఏ రాజ్యాధిపతిని నిలబెట్టలేదని, కాపాడలేదని నిన్నమొన్నటి చరిత్రకూడా ఘోషిస్తుంది. దానికి జియా మాత్రం ఎట్లా మినహాయింపు అవుతాడు? అందుకే జియా మానవత్వాన్ని ప్రదర్శించాలి, భుట్టో ప్రాణాలు కాపాడాలి, ప్రపంచప్రజాభిప్రాయాన్ని మన్నించాలని మా విజ్ఞప్తి. ★

గ్రామాధికారులపై చిన్న చూపు!

గ్రామాధికారులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తోంది. లోగడ అనంతరామన్ కమిటీ, ఉన్నితన్ కమిటీ, వెంగళరావు కమిటీ చేసిన సిఫారసులను అమలు జరపనేలేదు. ఎందుకో కాలయాపన చేస్తున్నారు.

గ్రామాధికారులు ప్రభుత్వానికి పునాదిరాళ్ళ వంటివారు. కానీ వారంటేనే ప్రభుత్వానికి చులకన. అందరిమాదిరి సమ్మెచేసి ప్రభుత్వాన్ని స్తంభింపజేసే శక్తి లేదుగదా వీళ్లకు! అందుకే కాబోలు వీరి సమస్యలు రావణాసురుడి కాష్ఠం మాదిరి కాలుతుండాల్సిందేకానీ, ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడంలేదు. అనకూడదేమోకానీ, వీరిచేత ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకొంటూంది.

నార్త్‌రాజుపాలెం—కె. వి. నాగేశ్వరరావు

ప్రజాసేవా? కళాసేవా?

కావలి లయన్స్‌క్లబ్ 19 వ తేదీ టవున్ హాల్ థియేటర్లో ఏర్పాటుచేసిన 'పద్మావతీ శ్రీనివాసం' అనే కూచిపూడి నృత్యం నేత్ర పర్వంగా ఉంది. రసజ్ఞులను తన్మయులను చేసిన ఈ ప్రదర్శన కూచిపూడికి కీర్తికిరీటమై విరాజిల్లింది.

అయితే ప్రజాసేవార్థమై ఈ ప్రదర్శనను నిర్వహించిన కావలి లయన్స్ ఇంత వ్యయంతో, ఇంత ఖరీదైన కార్యక్రమం ఏర్పాటుచేయడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. దీనికోసం ప్రజలనుండి వసూలుచేసిన ధనంతో వీరు ప్రజాసేవ చేస్తారా, లేక కళాసేవ చేస్తున్నారా? ఈ సందేహానికి సమాధానం వసూలైన మొత్తంలో 12 వేలు ప్రదర్శన ఖర్చులకు పోగా, ఇక మిగిలింది స్వల్పమే!

ప్రజలనుండి వసూలుచేసిన డబ్బులో కళాకారులను పోషించే సంస్థగా కాక, పేద ప్రజలకు ఉపయోగపడే సేవాసంస్థగా లయన్స్ రూపొందాలి. ప్రజాసేవపేరుతో ఖరీదైన కార్యక్రమాలు నిర్వహించి, వసూలైన మొత్తంలో ఎక్కువభాగం కళాసేవకేపోతే ఇక ప్రజాసేవకు మిగిలిందేమిటి? ఇక ముందు అయినా ఇటువంటి అనవసరార్భాటాలను సేవాసంస్థలు స్వస్తిచెప్పడం మంచిది.

కావలి —ఎం. డి. ఖాదర్‌హుస్సేన్

యథారాజా తథా ప్రజ!

ఇటీవల ఒకరోజున ట్రంకురోడ్డులో వెళ్తుంటే ఒక పోలీసువ్యాను ట్రాఫిక్ రూల్సును ఖాతరు చెయ్యకుండా పోతుండింది. అది నిర్మలకాన్వెంట్ నుంచి టి.వి.ఎస్. కళ్యాణమండపంవైపు రాంగ్ రూట్‌లో ప్రయాణించింది. ఏమిటీ ఘోరం అని ఆశ్చర్యపోయాము. పోలీసుకాబట్టి ట్రాఫిక్ రూల్సు పాటించాల్సిన అవసరం లేదా? ఇటీవల రాత్రిళ్లు దీపంలేకుండా సైకిల్

జనవాణి

తొక్కే పోలీసువ్యాంగన్నులు, రాంగ్ రూట్‌లో సైకిల్ తొక్కే పోలీసుప్రబుద్ధులు జాస్తిగా కనబడుతున్నారు.

పోలీసులు పెట్టిన నిబంధనలను పోలీసులే ఉల్లంఘిస్తే, ఇక పాటించేదెవరు?

—కోవ 7 వ పేజీలో

కావలెను

గ్రామ పునర్నిర్మాణ సంస్థ (ఇండియా)

నెల్లూరు విభాగము, నెల్లూరు-2 ఫోన్: 1901

గ్రామ పునర్నిర్మాణ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న వ్యవసాయ శిక్షణాకేంద్రంలో వ్యవసాయం, గ్రామ నాయకత్వం, మరియు ఇతర సాంకేతిక రంగాలలో శిక్షణ పొందుటకు, ఉత్సాహం, సేవాభిలాష కలిగిన యువకులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణకాలం పూర్తి అయిన తరువాత సంస్థలో ఉద్యోగావకాశాలు కల్పించబడును. మరియు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు:

1. వయస్సు: 12 సంవత్సరములనుండి 18 సంవత్సరములవరకు
2. కనీస విద్యార్హతలు: 7 వ తరగతి. శిక్షణకాలం- 6 మాసములు

ప్రత్యేక సదుపాయము: శిక్షణకాలములో ఉచిత భోజన, గృహవసతి సౌకర్యములు కల్పించబడును.

గమనిక: ప్రాంతీయ అభ్యర్థులకు ప్రాధాన్యం యివ్వబడును

వివరములకు 21-4-79 తేది లోపల దరఖాస్తుఫారములు రూ 2 లు యం. ఓ. ద్వారా లేదా నేరుగాగాని పొందవచ్చును.

అడ్రస్—
సూపరింటెండెంట్,
వి. ఆర్. ఓ: శిక్షణకేంద్రము
అనంతవరంగ్రామం, రామవరం పోస్టు
నెల్లూరుజిల్లా




మద్యపానము సమాజానికి శాపము

మద్యపానముతో ఆరోగ్యము పాడవుతుంది. కుటుంబాలు చితికిపోతాయి.

ఎన్నో కుటుంబాలను
పాడు చేసినది త్రాగుడేగానీ
మరొకటికాదు.
వినోదం కోసం లేదా
ఆటకోసం
మద్యం త్రాగితే
వలలో పడినట్టే.

మద్యపానం వ్యసనంగా మారుతుంది.
మీ శక్తిసామర్థ్యాలను హరిస్తుంది.
కాలేయాన్ని తినివేస్తుంది.
గుండెను బలహీనపరుస్తుంది.
రక్తాన్ని విషపూరితం చేస్తుంది.



మద్యపానానికి
బానిసకాకముందే
ఆ అలవాటును
తప్పించండి

ఇదే మీకు హెచ్చరిక

davp 78/494

ప్రకటన

ది రాళ్ళపల్లి రామసుబ్బయ్య మెమోరియల్ కో-ఆప్. హౌసింగ్ సొసైటి లిమిటెడ్ L. No. 1317

వేదాయపాళెం పంచాయితి సర్వే నెం. 78/4 మరియు 76/3-ది లలో సుమారుగా చంద్రమౌళినగరు ఇంప్రూవ్‌మెంటులకు రెవిన్యూవారికి చెల్లించిన రు 16.85 నెల్లు (1 నుంచి 170 ప్లాట్ల వరకు) ది. ఆర్. ఓ. గారు ఆర్. సి. ది 4/1362 తే 13-7-76 దిన వారి ప్యారీసము చేసుకొనినట్లు తెలియచర్చి. ఇందుకు ప్రత్యామ్నాయంగా సదరు సొసైటి తే 27-3-79 దిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 3283-3284 నెంబర్లుగల రిట్ పిటిషన్ ఆర్డర్లతో "స్టే" ఆర్డర్లు పొందియున్నది. కావున ఏ సొసైటి స్థలములకు సంబంధించి అభ్యంతరాలున్నా- ఇతరులు గృహనిర్మాణ కార్యక్రమములుగాని జరుపరాదని ఇందుమూలముగా అందరికీ తెలియచేయడమైనది.

పి. శ్రీనివాసులు సెక్రెటరీ, చంద్రమౌళినగర్-నెల్లూరు-4

ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD
OPERATION CIRCLE : NELLORE

TENDER NOTICE

Sealed tenders from the Registered Contractors are invited by the undersigned for fabrication of 11KV 'V' Crossarms upto 15-00 Hrs. on 11—4—1979 and will be opened at 15-00 Hrs. on the same date.

Copy of the tender specification can be had from this office from 2-4-79 to 10-4-79 during office working hours on remittance of Rs. 5-20 by way of crossed Demand Draft in favour of Accounts officer Expenditure A. P. S. E. B. Nellore for each specification payable at State Bank of India, Nellore.

The tenders will be opened in the presence of those who may be present.

The cost of the specification paid is not refundable under any circumstances. Board is not responsible for postal delays. Telegraphic quotations will not be accepted.

V. V. REDDY,
Superintending Engineer, operation, Nellore
Phone: 398 & 718 Grams "Operation"

మా ఖాతాదారులకు అభిమానులకు శ్రేయోభిలాషులకు

-ఉగాది శుభాకాంక్షలు-

ఫోన్స్— షాపు 1128, 547 — ఇల్లు 1381

నెల్లూరు ఐరన్ సిండికేట్ న్యూ కంపెనీ

హోల్‌సేల్ ఐరన్ మర్చంట్స్

మేనేజింగ్ పార్టనర్ : మాదాల బాలతిమ్మయ్య

మావద్ద

అన్నిరకములయిన ఇనుపసామానులు- ఇంటి నిర్మాణమునకు కావలసిన హార్డువేరు, రంగులు, సరసమైన ధరలలో హోల్‌సేల్‌గాను రిటైలుగాను లభించును.

తక్కువ లాభం ఎక్కువ వ్యాపారం
మా ఆశయం

పెండ్లిండ్లకు కావలసిన అన్ని వసతులకు

మాదాల బాలతిమ్మయ్య కళ్యాణ మందిరం

రంగనాయకులపేట - నెల్లూరు

గ్రామ్స్ : మాదాం — ఫోన్: 1346

సిద్ధార్థి: మొత్తంమీద అంతా బాగానే ఉంటుంది

ఈ 'సిద్ధార్థి' నామ సంవత్సరంలో మంచి 12 పాళ్ళు; చెడు 18 పాళ్లు.

ఈ నూతన సంవత్సరం నవనాయకాధిపత్యం. ఏడుగురు శుభులు; ఇద్దరు పాపులు. వీరి స్థితిగతి బాగుచేదు గనుక ఇది మిశ్రమని నిర్ణయించడానికి వీలులేకున్నది. రాజగురువు, శుభగ్రహం. కటక ధన్య స్థితి. వీరిచ్చే మంచి ఫలితాలు- ఋతు కాలానుసరంగా మంచి వర్షం, వంటలు సమృద్ధి, ధనధాన్యాదులు పుష్కలం, ధరలు సమం, అలంకరణాది విలాస సామగ్రి ఉత్పత్తి అధికం, విదేశాలతో వాణిజ్యం వృద్ధి సుముఖం, సకల సౌభాగ్యాలు సంతృప్తిదాయకం. 1979 మార్చి 20 తేది చాంద్రమానాది అగ్రగ్రహం గురువు. వీరు మేలిమిబంగారంవంటివారు; అంగీతజ్ఞానం పరిపాదించి రక్షించగలరు. మంత్రి శని పాపగ్రహం. సింహక్రాంతి రాహు గ్రస్తం. వీరిచ్చే పాపఫలితాలు- కలహాలు, ఘోరదారుణ సంఘటనలు, వీడుగువంటి వార్తలు, సమరం, భూకంపం, చోరాగ్ని భీతి, తుఫాను జలప్రళయం, ఈర్ష్యా సూయ కార్పణ్యాలు. 1979 ఏప్రిల్ 14 తేది సౌమవారాది అధిగ్రహం శని, వీరు ఉక్కువంటివారు; మూర్ఖత్వాన్ని ప్రసాదించి అధఃపతనం చేయగలరు.

కేంద్రపాలన

భారత కేంద్ర ప్రభుత్వ పాలనకు మహర్దశా నాదుడైన బుధుడు వీరభంగ రాజయోగ గ్రహమై ఉన్నారు. అతడు ప్రజ్ఞ, విజ్ఞానం, సమర్థతగల్గి ఉన్నారు. కేంద్రప్రభుత్వం తొట్రుపాటు లేకుండా, సమయ సందర్భోచితంగా వ్యవహరిస్తూ, అంతరాయాలను అణగద్రొక్కుతూ, సమర్థతతో పాలన సాగగలదు.

రాష్ట్రప్రభుత్వాలు-పాలన

రాష్ట్రప్రభుత్వాలకు మహర్దశా నాథుడైన రాహువు శనియుతుడై కంటక వరిస్థితిలో ఉన్నారు. అందువలన రాష్ట్రాల పాలన తారుమారు కాగలదు.

ఆమూలాగ్ర పరిశీలన

ఈ సిద్ధార్థి అద్యంతం పరిశీలన చేస్తే, ఆదిగ్రహం గురువు, అంత్యగ్రహం శని. గురువు శుభబలాధిపుడు; శని కొంచెం పాపం తగ్గి వున్నారు. ఈ విధంగా ప్రజలు, పరిపత్తులు పరస్పరం సర్దుబాటు చేసుకొంటూ, మానవజీవితావసర సౌకర్యాలు సాధించుకొంటూ, శీఘ్రావసర సాధనములకు హేతువు కలిగి ఉన్నట్లు చెప్పదగి వుంది. ఇది గురుశుభాది కృత; ఐనప్పటికీ శనిదోషంవల్ల అపకారం, అటంకం, అనుచిత ప్రకోపాలు నూచితం.

వర్షం

1979 ఏప్రిల్ లో అప్పుడప్పుడు మబ్బుపట్టి, చెదురుమదురుగా జల్లులు పడవచ్చు. మే, జూన్ గ్రీష్మవాతావరణం.

శ్రీ నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

జులై, ఆగస్టు వరాలు, నదులు ప్రవహిస్తాయి. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు సమృద్ధిగా వర్షం కురుస్తుంది. నాలుగు తూములు వరం కురుస్తుంది. పదకొండు వీసముల వంట పండుతుంది.

పంటలు

మెట్టమాగాణి పంటలు సమానంగా సమృద్ధిగా పండుతాయి. వరి, జొన్న, నల్ల ఆరిక, కొర్ర, కంది, పెసర, మినుము, శనగ, ఉలవ, మిర్చి ఇంచుమించు బాగా పండగలవు.

ధరలు

అన్నిటికి ధరలు సరసంగాను హెచ్చు తగ్గులు లేకుండాను ఉండగలవు.

—కొరవ 8 వ పేజీలో

పెండ్లిండ్లు

పెళ్ళి పురాణం బోలెడంత ఉంది. ఇటీవల స్థలాభావంవల్ల ఎప్పటికప్పుడు ఈ వార్తలు ముచ్చటించుకోలేకపోయాము. పాతబడిన వార్తలు కూడా కొత్తగానే ఉన్నాయి. ఈవారం కొన్ని—

నల్లపరెడ్డి పెళ్ళి

ఇల్లా రాజకీయాకాశంలో ఒక నాటి మెరుపు, ఈనాటికి మరుపు—శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి తమ్ముడు శ్రీసుబ్బారెడ్డి కుమార్తె సరినికి, పేరూరు శ్రీ తిక్కవరపు శివకోటారెడ్డి కుమారుడు అరుణ కుమార్ రెడ్డికి 10 తేది కస్తూరిదేవి విద్యాలయంలో వైభవోపేతంగా వివాహం జరిగింది. నల్లపరెడ్డి సోదరులు ఒకపరి వీచిన విరిచిన రాజకీయంగానే ఉంటుందనిప్రతీతి. పెళ్ళికూడా రాజకీయ మిత్రజనకూటమిగానే జరిగింది. విద్యామంత్రి శ్రీ ధవనం వెంకట్రామ్ వచ్చి ఆశీరక్షతలువల్లి వెళ్ళారు. ఈ రోజుల్లో మంత్రులయి రానిదే పెళ్ళిళ్ళకు కళ రావడంలేదుమరి!

ప్రేమలు - పెళ్లిళ్లు

ప్రేమ వివాహాలను ప్రత్యేకంగా అభినందించాలి; అందులోనూ కులమత కుల ఇనుపతెరలను ఛేదించిన పెళ్లిళ్లను ఆదర్శ వివాహాలుగా శ్లాఘించాలి.

వీరాల పరిశ్రమిస్తూ పెద్దరుగా పని చేస్తున్న తోటపల్లి గూడూరువాసి. సార్థక నామధేయుడు శ్రీ తోటపల్లి ధర్మయ్య కుమారుడు, ఎం. డి. పట్టభద్రుడు డాక్టర్ విజయకోటీశ్వరరావుకు, నెల్లూరులో 'డాక్టర్ల కుటుంబం'గా ప్రసిద్ధిచెందిన హెచ్చార్ కుటుంబంలోని మరొక డాక్టరు- లక్ష్మికి 6 తేది టౌన్‌హాల్లో వివాహం జరిగింది. పెద్దల అనుమతితో ఆశీస్సులతో జరిగిన ప్రేమ వివాహం ఇది. పైగా కులాంతర వివాహం. వధువు మైసూరుకుచెందిన బ్రాహ్మణులు, వరుడు వెలమ. వధూవరులు పుత్తడిబొమ్మలమాదిరి ఉన్నారు.

కాస్త్రోక్తంగా జరిగిన పెళ్లి తర్వాత అధునాతన పాశ్చాత్య సంగీతకచేరికూడా ఉండింది.

* * *

సంస్కృతాంధ్ర భాషా కోవిదుడు, అత్యుత్తమ సంస్కార సంపన్నుడు, వి. ఆర్. కాలేజి ఆంధ్రాభాధ్యక్షులు శ్రీ బోయారు హనుమజ్జానకీ రామశర్మ కుమార్తె జ్యోత్స్నాన్నపూర్ణకు, స్వర్గీయ ఎతుర్వేదుల రామచంద్రయ్యదత్తపుత్రుడు, యువన్యాయవాది శ్రీ చతుర్వేదుల శ్రీరామమూర్తి సోదరుడు వెంకటకృష్ణ నరసింహమూర్తికి 1 తేది క్లాత్ మర్చెంట్స్ కళ్యాణమండపంలో పెళ్లి జరిగింది. ఇదీ ప్రేమ వివాహమే. పైగా కులాంతర వివాహం కూడా!

దువ్వూరు చంద్రయ్య అమ్మాయి

జనాభిమాని, రాజకీయాలలో తొణకని బెణకని వ్యవహరించగల సహృదయుడు, వేదగిరి నృసింహస్వామి ఆలయ ధర్మకర్తమండలి అధ్యక్షుడుగా ఎన్నో పుణ్యకార్యాలు నిర్వహిస్తున్న కార్యదక్షుడు శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డి అమ్మాయి భాగ్యమీనాక్షిదేవికి, గూడూరు శ్రీ వీరేపల్లి కృష్ణారెడ్డి అబ్బాయి, ఎం. ఎ., బట్టభద్రుడు రామచంద్రారెడ్డికి 8 తేది విజయమహల్లో వివాహమైంది. దువ్వూరు

—కొరవ 8వ పేజీలో

మా ఖాతాదారులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు

ఉగాది శుభాకాంక్షలు

"లక్ష్మీనిలయం"

కనమర్లపూడి నారాయణ శెట్టి అండ్ సన్స్

బంగారు, వెండి నగల వ్యాపారం

చిన్నబజారు - నెల్లూరు

ఫోన్ : 96

కనమర్లపూడి నారాయణశెట్టి

గవర్నమెంటు అప్రూవుడు నగల వ్యాపారం

చిన్నబజారు - నెల్లూరు

ఫోన్ : 96

పాపం పండింది- బుచ్చి బి.డి.ఓ. పట్టుబడ్డాడు!

ఏది రైనా పాపం పండాలంటాను. బుచ్చిరెడ్డిపాళెం సమితి బి. డి. ఓ. శ్రీ వి. రాధాకృష్ణమూర్తి సంగతి ఆ విధంగానే అయినట్టుంది. 28 తేది సాయంత్రం ఆయన్ను అవినీతి నిరోధకశాఖవారు అమాంతం పట్టేశారు: అరెస్టు చేసి జామీను మీద వదలిపెట్టారు.

పల్లాపల్లెలో ఒక ట్యాంక్ బిల్డింగ్ రిపేరట: దాని కాంట్రాక్టరు శ్రీ దంచిగిరి రమణయ్యగారు వర్క్ అర్డరు ఇవ్వడానికో చెక్ బిల్లు పాస్ చేయడానికో బి. డి. ఓ. లంచం అడిగాడట. అతను ఇస్తానని వొప్పుకున్నాడట. ఆ సంగతి నెల్లూరు అవినీతి నిరోధకశాఖవారికి తెలియజేశాడు: వాళ్ళు వలపన్నారు; 28 తేది సాయంత్రం రమణయ్య యిచ్చేట్టు వాళ్ళ పట్టుకునేటట్లు ఏర్పాటు ఏర్పాటు చేసుకున్నట్లున్నారు. రమణయ్యగారు 450 లు బి డి ఓ.కు ఇచ్చాడట; వెనువెంటనే అవినీతి నిరోధకశాఖ వారు పట్టుకున్నారు. అవినీతి హస్తాలు తెల్లగా ఎల్లా వుంటాయి? రంగు పూరా యట-అంటే అయ్యగారు అప్పటంగా వలలో చిక్కుకున్నారన్నమాట; పాపం ఆ.సి.శాఖవారు పట్టుకునేటప్పటికి రాధాకృష్ణమూర్తి గడగడ వణికిపోయాడట. ఆ 450లు లంచం తీసుకునేటప్పుడుకాని, ఆ మాటకొస్తే అంతకు ముందు ప్రతిదిన్నె పనికి లంచం దాచేటప్పుడుకాని ఆయన చేతులు వణకలేదు. పాపం!

రాధాకృష్ణమూర్తిని అవినీతి నిరోధకశాఖ మొన్న పట్టుకున్నదికాని, అవినీతిలో ఆయన జగమెరిగిన బ్రాహ్మడు. ఆ సమితి లోని ఆడాల గోపాలానికేకాదు, చెట్టుపుట్టకు కూడా ఆయన సంగతి తెలుసు. అల్లూరు శాసనసభ్యులు శ్రీ బెందరరామయ్యగారు రాధాకృష్ణమూర్తి విషయం ఎంతోమంది కారికులు లబోదిబోమని చెప్పుకోవడం ఈ విలేకరి ఒకసారి విన్నాడు అనాడే. సాధారణంగా అవినీతిపరుడైన అధికారి అందరితో దాగుంటాడు: తెప్పకోలు తైనా నవ్వుతూ, ఎంతో కలుపుగోలుగా వినయంగా వుంటాడు. ఈ స్వామికి ఆ కళకూడా చేతనైనట్లులేదు. ఆయన్ని చూస్తేనే బూట్లాడానికి పుట్టినట్లు. అంతేకాగా, ప్రసన్నంగా వుంటుంది ఆయన ముఖారవిందం!

ఒక అధికారిని అవినీతి నిరోధకశాఖ పట్టించడమంటే సామాన్యమూకాదు, సులభమూకాదు, ఎంతో కడుపుమంటితేనేకాని ఎంత కఠినహృదయుడైనా ఆ పనికి పూనుకోడు, అటువంటిది రాధాకృష్ణమూర్తి పట్టించబడ్డాడంటే పాపం పండిందని తప్ప ఇంకేమనుకోగలం?

* * *

దొరికితే దొంగ లేకుంటే దొర

—కొరవ 10వ పేజీలో

దోపిడి- ప్రతిచోటా దోపిడి!

నాయకులకు ప్రతిష్టా సమితి వేటపాళెం!

పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం నిర్ణయించిన ముహూర్తం దగ్గర పడే కొద్దీ రాజకీయ వాదులలో ఎన్నికల జ్వరం ఎక్కువవుతున్నది. అసలు ఎన్నికలనేవి జరుగుతాయా? ఒకవేళ జరిగినా ప్రభుత్వం నిర్ణయించిన ముహూర్తం కాయమో తుందా? లేక మళ్లీ వాయిదా పడతాయా? అన్న ప్రశ్నలకు ఇంకా స్పష్టమైన జవాబులు తేలలేదు. ఒక ప్రక్క ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం దశలవారిగా ఏర్పాట్లు చేస్తున్నది. గ్రామాల విభజన ఓటర్ల లిస్టులను తయారుచేసి ప్రకటించడం; పోలింగు కేంద్రాలను ఏర్పాటుచేసి, ఎన్నికల అధికారులను నియమించడం వంటి తతంగాలన్నీ చురుకుగా జరుగుతున్నాయి. వాటి ఉరుకు వేగం చూస్తుంటే అనుకున్న తేదీన ఎన్నికలు జరుగుతాయాఅనిపిస్తుంది. అయితే మంత్రుల ప్రకటనలు అందరి ఉత్సాహాన్ని నీరుగారుస్తున్నాయి. రాజకీయాలలో క్షణక్షణానికి వస్తున్న మార్పులు, ఎన్నికల పట్ల సందేహాలను పెంచడానికి తోడ్పడుతున్నాయి. పరిస్థితి ఇట్లా సందేహాస్పదంగా వున్నా, రాజకీయ వాదులు మాత్రం ఎన్నికల యుద్ధానికి సిద్ధ మౌతున్నారు. ఎన్నికలలో వేయవలసిన ఎత్తుల గురించి ఇప్పటి నుంచే ఆలోచనలు మొదలు పెడుతున్నారు. అదటుంచండి.

పక్రాకాశం జిల్లాకు సంబంధించినంత వరకు నాయకులకు కొందరు పడకుండా

ఒంగోలు వార్తలు

ఇద్దరు వేడెక్కిస్తున్న సమితి-వేటపాళెం. జిల్లాలోని సమితులన్నీ ఒక ఎత్తు, ఇదొక్కటే ఒక ఎత్తు. జిల్లా నాయకులందరికీ ఇది ప్రతిష్టాస్థానం. మంత్రి శ్రీ వడ్డె నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి శ్రీ రొండా నారపరెడ్డి, ప్రతిపక్ష ప్రముఖుడు శ్రీ ప్రగడ కోటయ్య, జనతా ముఖ్యుడు శ్రీ పల్లపోతు సాంబయ్య, తదితర అతిరథ మహారథులందరూ ఈ సమితిలో తమ బలప్రదర్శన చేయడానికి సన్నద్ధమౌతున్నారు. అందువల్ల వేటపాళెం సమితి

—కొరవ 10 పేజీలో

జిల్లావార్తలు

ఆత్మకూరు తాలూకాలో రెండు అగ్నిప్రమాదాలు

ఆత్మకూరు తాలూకా వన్నెవాడ, ముస్తాపురం గ్రామాలలో 20 తేది ఉదయం రెండు ఘోరమైన అగ్నిప్రమాదాలు జరిగాయి. దాదాపు రెండు లక్షల రూపాయల ఆస్తి పరశురామప్రీతి అయింది.

వన్నెవాడ ప్రమాదంలోనే లక్షయాభై వేల రూపాయల ఆస్తి దగ్ధమయినట్లు అంచనా. 32 గుడిసెలు, 2 గడ్డివాములు 500 బస్తాల వడ్లు, 20 పొగాకు బెస్కీలు 20వేల రూపాయలడబ్బు ఈ ప్రమాదంలో కాలి బూడిదై పోయాయి. ఒక పశువుల కొట్టంలో వుంచిన మేకపిల్ల, ఆవుదూడలు కూడా అగ్నికి ఆహుతయ్యాయి.

ముస్తాపురం ప్రమాదంలోకూడా దరిదాపు 50 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. 15 గుడిసెలు, ఒక గడ్డివాము, 2 పశువుల కొట్టాలు, 10 వేల రూపాయల కరెన్సీ ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయి.

నిర్లక్ష్యంగా విసిరేసిన బీడీముక్క, ఆర్పని పొయ్యి ఈ రెండులక్షల రూపాయల ఆస్తిని పొట్టన పెట్టుకున్నాయి. సమయానికి నెల్లూరుకు ప్రమాదపువార్త అంది ఫైరింజన్లు పోలిస్టే సరిపోయిందిగాని లేకపోతే ఇంకెంత నష్టం వాటిల్లివుండేదో అంచనా వేయలేము.

ఎండాకాలం నిప్పుతో చెలగాటమాడటం ఎంత ప్రమాదానికి దారితీస్తుందో చూడండి!

అనంతసాగరం హెల్త్ ఇన్‌స్పెక్టర్

అనంతసాగరం పి. హెచ్. సెంటర్లో హెల్త్ ఇన్‌స్పెక్టరు జనాబ్ షేక్ మాసుం ఫిబ్రవరి 16 తేది రాత్రి ఆత్మకూరులో ఒక ముస్లిం యువతిని చావచితకకొట్టాడట; ఆ అమ్మాయిని నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్పించారు.

—కొరవ 12 పేజీలో

కొత్తది నల్లది శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.



20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.

ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత: ఇండో నేషనల్.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

మంత్రులు

పైవారం మంత్రులదాని దండిగా నెల్లూరు వచ్చేట్లుంది. రెవిన్యూమంత్రి శ్రీ ఎా. జనార్దనరెడ్డి, విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ 5 తేదీ వస్తారని అనధికార వర్తమానం.

పరిశ్రమల మంత్రి శ్రీ కె. వి. నర సప్ప 6 తేదీ వస్తారు. ఉదయం స్పిన్నింగ్ మిల్స్ విస్తరణ పథకానికి పునాదిరాయి వేసి, సాయంకాలం వెళ్తారు. స్పిన్నింగ్ మిల్స్‌ను కోటి 31 లక్షల రూపాయలతో విస్తరించబోతున్నారు. ఇప్పుడున్న 13 వేల కదుళ్ళుగాక, మరొక 13 వేల కదుళ్ళు ఏర్పాటుస్తారట; మూడు నాలుగు వందలమందికి ఉద్యోగాలు దొరుకుతాయట. ఐతే అవన్నీ కాంట్రాక్టులేనట. మనకు మొండిచెయ్యే!

జిల్లా పారిశ్రామిక వ్యాపసాయిక ప్రదర్శనకు 8 తేదీ చేనేతమంత్రి శ్రీ పి. వి. చౌదరి, 7 తేదీ స్పీకర్ శ్రీ దివి కొండయ్య చౌదరి, 9 తేదీ వ్యవసాయ మంత్రి శ్రీ ఎడ్లపాటి వెంకటరావు, పశు పోషణ మంత్రి శ్రీ బి. రామదేవ్ వస్తారట.

రిజర్వుడు సమితులు

వెంకటాచలం, వెంకటగిరి సమితులను రిజర్వుడు స్థానాలుగా ప్రకటిస్తూ గజెట్ నోటిఫికేషన్ వచ్చింది. అసలు ఎన్నికలే పెద్ద ప్రశ్నార్థకంలో పడిపోయాయికదా?

రామరెడ్డి జయంతి

తిక్కవరపు రామరెడ్డిగారి ద్వితీయ జయంతి 16 తేదీ తిక్కన సాహిత్య సదస్సు ఆధ్వర్యాన పురమందిర పఠనాలయంలో జరిగింది. శ్రీ దుగ్గిరెడ్డి వెంకట రమణయ్య అధ్యక్షించారు. శ్రీ జంధ్యాల గంటి హనుమచ్ఛాస్త్రి రామనాటక వైశిష్ట్యాన్ని గూర్చి సాకల్యంగా ఉపన్యసించారు. నాటక కర్తగా రామరెడ్డి అద్వితీయుడని, సామాన్యులు, పతితులు భక్తుల జీవితగాథలను వస్తువుగా తీసికొని నాటకాలు రాసిన తొలి రచయిత రామరెడ్డి; ప్రపంచ ప్రసిద్ధ నాటకాలలో ఒకటిగా పరిగణిస్తున్న శూద్రకుని మృచ్ఛకటికానికి రామరెడ్డి నాటకమే మూలమని అయనన్నారు.

హనుమచ్ఛాస్త్రిగార్ని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు నూతనవస్త్రాలతో సత్కరించారు.

ఉగాది సన్మానం

తిక్కవరపు రామరెడ్డిగారి సతీమణి పేర 'సుదర్శనరామరెడ్డి కళాభారతి వసంతోత్సవం' ఉగాదినాడు 29 తేదీ మహిళా మండలి ఆవరణలో జరిగింది. వి.ఆర్.డబ్ల్యు. కాలేజీ సంగీతాధ్యాపకురాలు శ్రీమతి టి. జానకీదేవికి శ్రీమతి బెజవాడ లక్ష్మీకాంతమ్మ ఉగాది సన్మానమందజేశారు. ఆమె ఆ మొత్తాన్ని సంగీతంలో ప్రావీణ్యంచూపే విద్యార్థినికి ఇవ్వవలసిందిగా కోరుతూ కస్తూరిదేవి విద్యాలయానికి ఇచ్చింది.

కళాశాల జిల్లాజడ్జి శ్రీ పి. వి. రంగారెడ్డి అధ్యక్షించారు. సుదర్శనమ్మగార్నిగూర్చి శ్రీమతి కె. రామాయమ్మ, సన్మానితురాల్ని గూర్చి శ్రీమతి కె. సీతా వెంకట్రావు మాట్లాడారు. తొలుత శ్రీమతి పైడా సతీ లమ్మ స్వాగతం, చివర్న శ్రీమతి కాంతా రాణి వందనాలు.

కమీషనర్

నెల్లూరు మునిసిపల్ కమీషనర్‌గా శ్రీ జి. రామచంద్రా (రాజ్యరవాక రామ చంద్రారెడ్డి) 24 తేదీ చార్జితీసుకున్నారు. శ్రీ గోపాల పట్నాయక్ 23 తేదీ ఇంత వీరుకు చార్జి ఇచ్చివెళ్ళిపోయారు.

పట్నాయక్ గారు దబ్బు నంచులు చేతపట్టుకొని బదిలీవాయిదాకు ప్రయత్నిస్తున్నారని ఇంకా ఏమిటేమిటో పుకార్లు వ్యాపింపచేయబడ్డాయి. ఇది సంఘులు గించులు పనిచేయని బదిలీ అని మొదట్నే ధ్రువపడింది; మధ్యలో ఈ పుకార్లు ఏమిటో మరి!

రామచంద్రా మంచివాడట. రుచి చూడబోతున్నాముగదా!

వీడ్కోలు

వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్లుగా ప్రమోషన్‌లో బదిలీఅయిన శ్రీ సి. బాల సుబ్రహ్మణ్యం, శ్రీ ఎ. గోపాలకృష్ణ మూర్తికి వీడ్కోలుగా; కొత్త డి.డి.ఎ. శ్రీ కె. విశ్వనాథమూర్తికి స్వాగతంగా కర్షకసమాజంవారు 28 తేదీ ఉపాహార అభినందనసభను జరిపారు. ప్రెసిడెంట్ శ్రీ ఎం. దశ్వంతరెడ్డి స్వాగతోపన్యాసం చేయగా, ఆర్.ఎస్. రెడ్డి, ఎ. వేణుగోపాల రెడ్డిగారలు ఉపన్యసించారు. కలెక్టరు శ్రీ టి. గోపాలరావు అధ్యక్షించారు.

వీరారెడ్డి సత్రం

మద్రాసులోని వాకాటి వీరారెడ్డి సత్రాన్ని గత 23 తేదీ తిరుపతి దేవస్థానం వారికి అప్పగించారు. దేవస్థానంవారు 25 లక్షల రూపాయలు వెచ్చించి దాన్ని అభివృద్ధి పరుస్తారట. సత్రం దాతలకు మునుపటి వలనే సౌకర్యాలుంటాయి.

ఇంతమంచిపనిచేసినందుకు శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారిని అభినందిస్తున్నాము. టవున్ హాలునుకూడా మునిసిపాలిటీకి అప్పగించ గలిగితే బాగుంటుంది. రెడ్డిగారు ఈ విషయాన్నిగూర్చి ఆలోచించాలని మాకోర్కె.

మరొక కళ్యాణమండపం

సి వి మాహాళ్ళు, కళ్యాణమండపాలు ఎన్ని నిర్మాణమైనా సింహపురి అవసరానికి చాలేట్లులేదు. ఫండాపీసుకూడా కళ్యాణ వేదిక అయింది. అంటే పెండ్లిండ్ల వసతి కోసం అవస్థపడిపోతున్నా రన్నమాట. కొత్తగా రెండు నిర్మాణంలో వున్నాయి; వేణుగోపాలస్వామిగుడి ఒకటి ప్రారంభం కాబోతుంది. వీటికితోడు ఎం ఎల్ ఎ శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి మరొకదానికి ఏప్రెల్ 12 తేదీ పునాదిరాయి వేయించబోతున్నారు.

రామచంద్రారెడ్డిగారు తన అర్థాంగి స్వర్గీయ అనసూయమ్మ పేర స్టోన్‌హవున్ పేట దత్తాత్రేయ మఠం ఆవరణంలో కళ్యాణమండపం నిర్మిస్తారు. శ్రీ పి. వి. నరసింహారావు శంకుస్థాపనచేసే ఆ కార్యక్రమానికి, శ్రీ కుర్తాళం స్వాములవారు అధ్యక్షతవహిస్తారు.

దాతల జాబితాలో పేరు రిజిస్టరు చేయించుకుంటున్న పెళ్ళకూరును అభినందిస్తున్నాము.

కాలేజి విద్యార్థినికి బంగారు పతకం

నెలట వి. ఆర్. కాలేజి విద్యార్థిని కుమారి వై. రాజ్యలక్ష్మి బి. ఎ. గణిత శాస్త్రంలో ఎస్. వి. యూనివర్శిటీలోకెల్లా ప్రథమస్థానం సాధించింది. 1978 ఏప్రిల్‌లో జరిగిన పబ్లిక్ పరీక్షల్లో ఆమెకు లెక్కల్లో యూనివర్శిటీ ప్రథమురాలుగా వచ్చారు. అందుకు ఆమెకు యూనివర్శిటీ వారొక బంగారుపతకం బహూకరించ బోతున్నారు.

గతంలో ఇంతటి గౌరవం పొందడం అరుదు. ఈ గౌరవం ఆమెకేకాదు; వి. ఆర్. కాలేజికి కూడా. ఇటీవలి కాలంలో నెల్లూరుజిల్లాలు ఎవ్వరూ ఇటువంటి విశిష్ట స్థానం లభించలేదు. ఇంతటి అరుదైన గౌరవం పొందిన రాజ్యలక్ష్మికి మా అభినందనలు.

రాజేశ్వరి సెయింట్ పీటర్స్ హైస్కూలు లెక్కల టీచరు శ్రీ ఎరగుడిపాటి నరసయ్య కుమార్తె. ఇప్పుడామె గృహిణి.

కాలేజి విద్యార్థి ఆత్మహత్య

వి. ఆర్. కాలేజి బి. ఎస్‌సి. విద్యార్థి కృష్ణ మోహనరెడ్డి (20) 24 తేదీ ఉదయం సౌత్‌స్టేషన్ వద్ద రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అతనిది కర్నూలు జిల్లా నంద్యాల అట. ఇక్కడి చంద్రాసేను వద్ద ఒక గదిలో ఉంటుండేవాడట. పాపం, బాగా చదువుకునేవాడట. ఇంగ్లీషులో మాత్రం కాస్త వెనకబడివుండేవాడట. ఆ దిగులుతోనే ఇదివరకు ఒకటి రెండుసార్లు ఆత్మహత్యా ప్రయత్నం చేశాడట.

ఇప్పుడుకూడా ఆకారణంతోనే ప్రాణాలు తీసుకొన్నట్లున్నాడు. ఇటీవల ఇంగ్లీసు పరీక్షలో ఫెయిలయ్యాడట. రివాల్యుయేషను పెడితే అందులోనూ తప్పినాడు. దాంతో విరక్తిపుట్టి ఈ దారుణానికి తలపడినట్లున్నాడు.

మొదట ఇది హత్య అనే అనుమానం ఉండింది. కానీ తర్వాత ఆత్మహత్య అని ధ్రువపడింది.

త్యాగరాజోత్సవాలు

శ్రీ వండిరాచార్యుల సాంబమూర్తి బృందం 'శిష్టనామా' త్యాగరాజ స్వామి ఉత్సవాలు 25 తేదీతో ముగిశాయి. వారంరోజుల పాటు పురమందిరావరణం రసార్ద్రమైంది. సభికి పైవారం.

కార్ల దొంగతనం- క్రైక్ ఇన్స్పెక్టర్ పాత్ర

మద్రాసులో కార్లు, స్కూటర్లు దొంగిలించి, నకిలీ సర్టిఫికేటు సృష్టించి, నెల్లూరులో అమ్మే పురానా ముఠాలో మరొక ఇద్దరు నేరస్తులు బయటపడ్డారు. వారు-నెల్లూరు క్రైమ్ ఇన్స్పెక్టరు గోవిందురెడ్డి, హరనాథపురం వాసి పెనమాక శేషురెడ్డి.

దొంగలించి తెచ్చిన వాహనాలను రంగుమార్చి, నకిలీ సర్టిఫికేటు సృష్టించి అమ్మడంలో శేషురెడ్డి సిద్ధహస్తుడట. ఈ ముఠాకు ఆయన నాయకుడట. గోవిందు రెడ్డి ఆయనతో కలిసి దొంగ సర్టిఫికేటు తయారుచేసి ఇస్తుండేవాడట. ఇటీవల శేషురెడ్డి తెచ్చిన ఒకస్కూటర్‌ను (ఎ. పి. ఎస్. 100) కొత్త స్కూటర్‌గా సర్టిఫై చేసి ఇచ్చాడట.

ఈ ఇద్దరితో కలిసి నేరస్తుల సంఖ్య ఏడు అయింది. ఇంకా కొందరు పెద్ద మనుషులకు సంబంధం ఉందనే పుకారు ఉంది. నిజమెంతో మరి! క్రైక్ ఇన్స్పెక్టరు గోవిందురెడ్డిని అరెస్టు చేయమని ఉత్తర్వులిచ్చామని ఎస్. పి. చెప్పారు. కానీ, అతని ఇంతదాకా అరెస్టుకాలేదు.

ఫుట్‌బాల్ విజయం

వి. ఆర్. కాలేజి ఫుట్‌బాల్ జట్టు ఈ ఏడాది ఎస్. వి. యూనివర్శిటీ ఛాంపియన్‌గా విజయం పొందింది. 17 తేదీ జరిగిన యూనివర్శిటీ ఆటపోటీల్లో వి. ఆర్. కాలేజి టీము హిందూపురం, యూనివర్శిటీ కాలేజి జట్లను ఓడించింది.

ఈ విజయానికి కారకులైన టీమ్ కెప్టెన్ శ్రీ వై. జె. రోల్స్ అమృతరాజ్, వైస్ కెప్టెన్ ఎ. రాజశేఖరరావు అభినందనీయులు.

మరణాలు

కవయిత్రి, కథారచయిత్రి డాక్టర్ జయప్రద, స్నేహశీలి డాక్టర్ ఫి. జె. రెడ్డి, వి. ఆర్. కాలేజి లెక్చరరు రవీంద్రరెడ్డి గారల తండ్రి శ్రీ పెళ్లకూరు సుందరరామరెడ్డి [68] 12 తేదీ రాత్రి హృద్రోగంతో దివంగతులైనారు. శ్రీ సుందరరామరెడ్డి 'అమీనాదైతు' అభిమాని; తనకు ఉత్తరక్రియలు జరపవద్దని, ఆ ధనాన్ని ప్రజోపయోగకార్యానికి వినియోగించమని ఆదేశించి పోయిన అభ్యుదయశీలి.

* * *

అల్లూరు తాలూకా అమ్మవారిపాళెం వాసి, కాంగ్రెస్‌వాది, అభ్యుదయశీలమనిషి శ్రీ కొమ్మి అదెయ్యనాయుడు 11 తేదీ మరణించారు. కడప అడిషనల్ ఎస్. పి. శ్రీ ఆనందయ్య అదెయ్యనాయుడుగారి కుమారుడు.

ధాన్యం ధరలు


మొలగొలుకులు	(పాతవి)	900.00
,,	(కొత్తవి)	750.00
,,	(9672)	730.00
,,	(9674)	750.00
మసూరి		800.00

వడ్లధరలు పడిపోవడం చూస్తుంటే రైతుల్ని తీరుక్కుపోతుంది. ఇదేమాదిరి ఇంకొంతకాలం కొనసాగితే, ఇక వ్యవసాయం పాడుపెట్టుకొని ఇంట్లో కూర్చోవడం మేలనిపిస్తుంది. ★

కావలెను

మా కారుసీట్లు కుట్టు కంపెనీలో పనిచేయుటకు 5 సంవత్సరాల అనుభవముగల టైలర్లు-2, హెల్పర్లు (కుట్టుపనివారు)-2, కావలెను. చేరదలచుకొన్నవారు వారంరోజులలోపల ఈ క్రింది తెలియజేసిన అడ్రసులో విచారించకోరినాము. జీతం కంపెనీ రూల్సుప్రకారం ఇవ్వబడును.

యస్. ఏ. యస్. చెల్లప్ప
శ్రీ అరవింద కంపెని
892, పొగతోట - నెల్లూరు.
(కె. వి. ఆర్. బస్సు షెడ్డువద్ద)




బ్రైట్ బల్బులు

15, 25, 40, 60, 100, వాట్స్
250 వోల్టు బల్బులు
నెల్లూరు, ప్రకాశం, చిత్తూరుజిల్లాల పంపిణీదారు:
M/s సప్తాద్రి ఏజన్సీస్ ఫోన్: 691
16-608 శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు
పై జిల్లాలలో బ్రైట్ బల్బులు అమ్ముటకు స్టాకిస్టులు కావలెను.

Prestige

ప్రెస్టీజ్



ప్రెజర్ కుక్కర్లు

SALES & SERVICE

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి (ఫోన్:1212) నెల్లూరు

Enter The Fashion World

HOUSE BEAUTY FURNITURE
The Choicest and Best
READY FOR YOU TO PICK and CHOOSE
Any other design you cherish and order
Say do this
You will see it is done. Done in time artistically. Furniture or almirahs in Stell or Wooden. High class and very durable. Retail or wholesale on very competative rates.
Visit Once See for Your Self.

HOUSE BEAUTY FURNITURE

A. C. PARK - NELLORE.
Phone: 867.

హెచ్చరిక

నెల్లూరు కసాయిపాళెం కాపురస్తుడు స్వర్గీయ మాజీకౌన్సిలర్ రావూరి పోలయ్య గారి సంతానము.

1 శ్రీమతి రావూరి నమునెమ్మ, 2 శ్రీమతి రావూరి నాగభూషణమ్మ, 3 స్వర్గీయ రావూరి రాజరత్నంగారిబిడ్డలు, 4 స్వర్గీయ రావూరి వంశీవరావుగారిబిడ్డలు, 5 స్వర్గీయ రావూరి సూరసరావుగారిబిడ్డలు తెలియజేయు నోటీసు-

మాకు మా తండ్రి స్వర్గీయ రావూరి పోలయ్యగారి స్థిరాస్తి, నెల్లూరు కసాయి పాళెం వార్డునెం. 11, డోర్‌నెం. 761 గల నివేశ స్థలమును పై సుపహరించిన ఐదుగురి అనుమతి లేకుండా ఎవ్వరును అనుభవముగాని, అమ్మకముగాని, కొనుటగాని చేయుగూడదు. అది మమ్ము బద్ధించవు.

-రావూరి నమునెమ్మ.
-రావూరి నాగభూషణమ్మ.

రకరకాలవదంతులు (మొదటిపేజీ తరువాయి)

రామస్వామి రాజీనామా ఒక ఉపాహారంగానే తేలిపోయింది. అసలు ఆనాడు అసలు కోసమే రామస్వామి రాజీనామాను మరి కొన్ని రాజీనామాలు కూడా పెండింగ్‌లోవుంచి ఉంచారు. వాటికోసం పరితపించారు. ఆయన వంటి వారందరూ పీఠం లాభించగాదని గుర్తెరిగారు. ఆ పరిస్థితి దొరికి, అంతం దొరకనా పరిణమించిందేమో. అసమ్మతి వారుల వచనం! రామస్వామి తప్ప మరొకరు రాజీనామా ఇవ్వనేపోయినా, అసమ్మతి వారులు విజృంభిస్తూ వచ్చారు. తమ ప్రయత్నాలు ఏమవలేదు. ముఖ్యమంత్రి, సిసిసి అధ్యక్షుని అనుమతి లేనిదే కొత్త వారెవరినీ చేర్చుకోకూడదనే అసంగతమైన పార్టీ తీర్మానం అనుచిత్తసర్గానికి మంచి అవకాశం కల్పించింది. దాంతో అంతవరకు మంతనాల యుద్ధం ప్రారంభమయింది. ఢిల్లీలోలాగా ఇక్కడ వివిధ సమావేశాలు ఏర్పాటయ్యాయి: సంతకాల ఉద్యమానికి, రాయబారాల ప్రయత్నానికి అంకురార్పణ జరిగింది.

రామస్వామితోబాటు మరి కొందరు రాజీనామా సమర్పించలేదనేగాని; కొందరు మంత్రులు మాత్రం కోలాండోళితులుగా వున్నట్లనిపించింది. నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఏర్పాటుచేసిన ఉపాహారవిందుకు మంత్రులెవరూ హాజరైనట్లులేరు కాని: 27 తేది మధ్యాహ్నం ఎం. ఎల్. ఎ. శ్రీ కేశవరావు ఏర్పాటుచేసిన భోజనవిందుకుమాత్రం మంత్రి శ్రీ సుదాకరరావు హాజరయ్యారని; మాణిక్యరావు, నరసప్ప గారలు కూడా హాజరయ్యే ప్రయత్నంలో వుండినారని విశ్వసనీయంగా తెలిసింది. ఈ సమావేశాల చర్చల సారి ఏమిటో, నిర్ణయాల ధోరణి ఏమిటో తెలియలేదు. బహుశా చెన్నారెడ్డి నాయకత్వానికి వ్యతిరేకంగా సంతకాలు సేకరించడం, ఇందిరా గాంధీవద్దకు మూకుమ్మడిగా రాయబారం నడపడం, భవిష్యత్ వ్యూహాన్ని అనుకోవడం వంటివి ఆ విందు సమావేశాల్లో జరిగి వుండవచ్చు. ఏప్రిల్ రెండోతేది మున్నగు మంది ఇందిరాగాంధీ వద్దకు పోయి మొర పెట్టుకోవాలనుకున్నారట: కాని పోయేవారి సంఖ్య ఇంకా మున్నుముకే చేరలేదని ఆ వర్గం కాసవసవ్యులున్నారు. దీన్ని బట్టి యూపై సంతకాలయ్యాయనే ప్రచారాన్ని నమ్మడం కష్టమవుతుంది.

వదంతులింకా పోలేదుకాని, కొత్తగా రాజీనామాలిచ్చే మంత్రులుంటారని అనుకోలేము. జరిగుంటే ఆ వేదికలోనే జరిగుండాలిగాని, ఇప్పుడు అసంభవమని అందరి అభిప్రాయం. ఇక మంత్రివర్గ పునర్నిర్మాణాన్ని గూర్చిన వదంతులు వినవస్తుంటా వున్నాయి. శాసనసభ సమావేశాలు ముగియగానే పునర్నిర్మాణం జరుగుతుం దనే పుకార్లు దట్టంగా వ్యాపించాయి. అసలు మంత్రుల నిష్క్రమణలు, ప్రవేశాలు 28 తేదీనే జరుగుతాయనుకున్నారు. ముఖ్యమంత్రి అటువంటి దేమీలేదని ఢిల్లీ నుండి దిగగానే చెప్పారు. ఇంకోమంత్రికూడా పునర్నిర్మాణపు వదంతులు నిరాధారమైన వన్నారు. గడుపుదాటి మూడురోజులైపోయిందికాబట్టి, వారు చెప్పింది నిజమేమో ననిపిస్తుంది. కాని కొందరు మంత్రుల ధోరణి, కార్యకలాపాలు చూస్తుంటే, అలాంటివారిని ముఖ్యమంత్రి ఏనాటైనా పంపుడు వంపడం ఖాయమనిపిస్తుంది. అది జరిగినప్పుడు కొత్తవారి ప్రవేశమూ అనివార్యమవుతుంది. ముఖ్యమంత్రి వ్యతిరేకులైనందువల్లనే కాదు; కొందరు మంత్రుల పనితీరు, సమర్థత అసంతృప్తికరమనే మాట వుంది. ఆ దృష్ట్యాకూడా పునర్నిర్మాణం జరిగితీరాలని పరిశీలకులు భావిస్తున్నారు.

కడపటి వార్త

ఢిల్లీ (28తేది) ఐదుగురు మంత్రులు ఒక రహస్య సమావేశం జరిపినట్లు కడపటి వార్త. దాస్, శేషావతారం, నరసప్ప వారిలో వున్నట్లు తెలుస్తున్నది. మంత్రి సుదాకరరావు మాత్రం ఈ సమావేశానికి హాజరు కాలేదట.

మంత్రివర్గ సమావేశాలూ ఎడతెరిపి లేకుండా జరుగుతున్నాయి. వీటివల్ల ప్రజలకు ఏమైనా వరప్రసాదాలు జరుగుతాయేమో చూడాలి!

మొత్తానికి హైదరాబాదులో రాజకీయ సంచలనం కొనసాగుతూనే వున్నట్లుంది.

★

జనవాణి
(1 వ పేజీ తరువాయి)

పోలీసులే పోకిరిపనులు చేస్తే ప్రజలు చెయ్యకుండా ఉంటారా? యథారాజా తథా ప్రజ కదా?

నెల్లూరు —తిక్కవరపు సుకుమార్ రెడ్డి

స్పీడ్ బ్రేకర్సు

రోజురోజుకి ప్రమాదాలు విపరీతమవుతున్నాయి. ఎ.టి.ఎ. విద్యార్థిగా ఇటీవల కాలంలో మూడు విరుద్ధప్రాణాలు బస్సు ప్రమాదాలకు గురికావడం కళ్లారాచూశాను. ఈ మూడు ప్రమాదాలకు కారణం ఒకటే- మితిలేని వేగం. దీన్ని అరికట్టడానికొక మార్గం-స్పీడ్ బ్రేకర్లు.

స్పీడ్ బ్రేకర్లవల్ల ప్రమాదాలు పూర్తిగా నివారించవచ్చునని రాదుగానీ, చాలావరకు తగ్గుతాయి. దక్షిణంగా పెన్నబ్రిడ్జి నుంచి ఉత్తరాన వేదాయపాలెందాకా అక్కడక్కడా జనాధిక్యప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లు కట్టించడం, పెరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుంటే ఎంతైనా అవసరం.

నెల్లూరు —కస్తూరి వేణుగోపాల్

★

అర్చకులు కావలయును

బుజబుజనెల్లూరు శ్రీ రామాలయమునకు శ్రీ వైష్ణవ అర్చకులు కావలయును. నలభై సంవత్సరములపైన వయస్సు. పూజావిధానములో అనుభవము గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. —శ్రీ వాకాటి కన్నయశెట్టి, శ్రీ ఆర్య వైశ్య కళ్యాణ నిలయము, శిఖరంవారివీధి, నెల్లూరు-1

శ్రీ లలితాంబికాయైనమః

విచ్చేయండి

మీ భవిష్యత్ దివ్యం ప్రకాశమునకు జాతక-గృహ-వాస్తు-హస్తసాముద్రిక-అష్టాంగయోగ- అగస్త్యనాడి శాస్త్రములమూలముగా తెలియజేయబడును. వినాయక పూజ. ప్రేత- పిశాచ- వివాహ- సంతానదోష- సకల గ్రహబాధాదోషములు అతిత్వరిత గాయత్రీమంత్ర ప్రభావమున తొలగించబడును. ఆష్టదిగ్బంధన వ్యాపార అదృష్ట యంత్రం ఇవ్వబడును. మీరు నివాసముండేయు ప్రదేశము మీకు పేరు చేయునా లేదు చేయునా శాస్త్రీయముగా నిర్ణయించబడును. జాతకమునకు పుట్టిన తేది అవసరము.

ఉదయం : 9గం. నుండి 1. 0 వరకు
సాయంత్రం : 4గం. నుండి 6.15 వరకు

ఏ. యం. శర్మ
ఇంటి నంబరు 4.87
దర్గామిట్ట పోస్టల్ కాలనీ
విద్యాపతి స్కూలుకు ఈశాన్యమున
ఆంధ్ర కేసరి నగర్ నెల్లూరు-4

"అంటరానితనం భగవంతునికి మానవునికి అపచారం"

ఇవి మహాత్మాగాంధీ చెప్పినమాటలు

"నేను కలలుగన్న భారతదేశం"లో అంటరానితనమనే శాపానికి చోటులేదని జాతిపిత అన్నారు.

అంటరానితనాన్ని 1950 లో రద్దుచేశారు అయినా అది మనను వెంటాడుతోంది

రాజ్యాంగం 17వ ప్రకరణంలో ఇలావుంది: "అంటరానితనం" రద్దయింది. దీనిని అన్నిరూపాలలో నిషేధించారు. 'అంటరానితనం' పాటిస్తూ ఏ ఇబ్బంది కలిగించినా ఆనేరం చట్టరీత్యా శిక్షార్హమవుతుంది.

ఇదివరకటి అస్పృశ్యతా (నేరాల) చట్టం 1955 ఇప్పుడు పౌర హక్కుల రక్షణ చట్టమయింది. మానవుని హుందాతనాన్ని కించపరచేవారిని, షెడ్యూల్డు జాతులవారికిగల సమానతా హక్కుకు భంగం కలిగించేవారిని శిక్షించేందుకు ఈ ప్రాతిపదిక చట్టంలో ఏర్పాటువుంది.

తమహక్కులేమిటో హరిజనులు తెలుసుకోవాలి

అయిదేండ్లలోగా అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడివుంది.

హరిజనులహక్కులకు భంగం కలిగించేవారిమీదా, హరిజనులకు రక్షణ కల్పించలేకపోయిన అధికారులమీదా కఠినచర్యలు తీసుకొని, దృఢంగా, కట్టుదిట్టంగా వ్యవహరించవలసిందని ప్రధాన మంత్రి రాష్ట్రప్రభుత్వాలను కోరారు.

మన సమాజంవంటి ప్రజాస్వామ్యం, బలహీనవర్గాలవారి హక్కులను కాపాడాలి. అంటరానితనంతో జరిపే పోరాటం మానవ హుందాతనానికి గుర్తింపు ఇచ్చేందుకు జరిపే పోరాటమే.

ఎనిమిదికోట్లమందికి అపచారం చేయటం తగదు.



davp 78/152

శివారెడ్డి పద్యాలు

పెళ్లి అయిపోయింది

పెళ్ళిఅయిపోయింది పెట్టానుపేరంటా
ఆహూతులకు నాకు, అందరివల్ల
తప్పులేక, దాంగ్రి తిన్నోళ్లుకున్నట్టె
తప్పం పిలిచిపెట్టి చెప్పారితస్తె!

కానుకలనుదెచ్చి నాకిదొరె
పైకివచ్చిలన్న పచ్చుకోస్తే

తిరిగివచ్చునున్న తిప్పేదిపెళ్లిది
కాదు గనుక, లేమివాద గనుక!

హోజ్ తైరి పెద్దలమ్మాయి పెళ్లిగ
చిన్నపెద్ద లాన్లో వున్నమటుకు.
కలెక చేపులాల కార్డు బంపించాను
పద్దినాలుముందు, పాప్లవేన్లు!

పచివున్రెంతమందో సంచేలమంపారు
అందరేసినారు ఆశీసులు
బందుమిత్రకోటి, తిద్రంగాదాచాను
మూడుముళ్లు గొట్టి మూటగట్టి

వద్దు రామరామ! వరుగట్నములదాద
నెవ్వగాదు, పోర్టి కుప్పగూలి
కొంప, తండ్రి! పొక్కకూచునుండేవాలు
నరకమేకలేదు నన్నరిగితె!

రాళ్ల అడ్డిగంట, పెళ్లోకి పరుదంట,
రందిపట్టుచీర కావాలంట
వంకిగాజులంట, యింకేంది బ్రదికేది
నన్నగాదు చాలివాలనోదు!

దక్కదనముల్ల, పోల్యమక్కర్ల,
అంగుసంగుపేది అవసరంల
కట్నమిచ్చైవాలు కళ్ళదుకుంటారు
పెళ్ళికొడుకు కుక్కపిల్లనేని!

మరిపినాయిటాగ మరగేనుకున్నారు
లక్షలిచ్చి దొరిలాకియుచ్చ
ఆవునాదిరాయి, ఆచారమయ్యింది
అంటువ్యాధిలాగ ఆలముకుంది!

ఆడపిల్లదైస్తె, అంతోయింతోయిస్తె
కుమ్మరిస్తైవరుకు కులుకుతారు
బ్రదుకుతారు మొండిబండవానివిధాన,
తిరుగురాదుబయట పరువుమాలి!

కానసాలుజేస్తె చట్టాలువల్లిస్తె
పైనపైనబూటుపాలిషేస్తె
ఫలితమందు కొరడపట్టుకుంచేదప్ప,
పాలకులకు గుండెచాలకొద్ది!

వాణిశ్రీ

కరుణాకరు వాణిశ్రీ
పరిణయమని విన్ననాకు పల్లుబురిసె నా
కరువది నిండినప్రాయము
మెరమెరలాగుద్ది మనసు మేరేజంచే!

ఆంధ్రసినీవార అందాలజాబిల్లి
భాగ్యరాశినీవు భార్యయాయె
కరవుతీరిపోయింది కరుణాకరా! వైద్య
వృత్తిదేనికింక? వత్తిచెత్త!

మంత్రి చెన్నారెడ్డి

దొంగిలిస్తైతప్పా, దోచుకుంచేతప్ప
కంచమేసి, ప్రజలు కానుకిస్తె
పుచ్చుకుంటెతప్పా? ప్రొద్దస్తమానమ్ము
కాకిఘోష వుత్తకరువుమంట! ★

బడ్జెట్ ప్రతిపాదనల ప్రభావం

వాడకందార్లకు కొన్ని సూచనలు :

1979 బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఎక్సైజు సుంకంగాక కొన్ని వాడకందారీ సరుకుల మీద వాడకందార్లవద్ద ఎక్కువ ధరలు వసూలు చేస్తున్నారు.

ఈక్రింద కనబరచిన సరుకుల మీద బడ్జెట్ ప్రతిపాదనల వలన వచ్చే ఎక్సైజ్ సుంకం ఈ విధంగా ఉంది.

సరుకు	సుంకంహెచ్చింపు/ తగ్గింపు	సరుకు మీద సుంకంలో మార్పు దామాషా
బిస్కెట్లు	తగ్గింపు	ఎక్స్-ఫ్యాక్టరీ ధరలో 0.5%
చాకొలెట్లు	తగ్గింపు	ఎక్స్-ఫ్యాక్టరీ ధరలో 0.5%
ప్రోసెస్ చేసిన చీజ్	హెచ్చింపు	25 గ్రా. మీద 2 పైసలు
జామ్	హెచ్చింపు	450 గ్రా. మీద 19 పై.
ఆరెంజ్ స్క్వాష్	హెచ్చింపు	680 మి.లి. సీసాకు 22 పై.
సాస్/కెచప్	హెచ్చింపు	370 గ్రా. సీసాకు 21 పై.
ఇన్‌స్టంట్ కాఫీ	హెచ్చింపు	200 గ్రా. సీసాకు 30 పై.
కరైన్‌లేని పానీయాలు-		
ఎ. పెద్ద పెద్ద ఉత్పత్తిదార్లు		
తయారుచేసే తరహాలు	తగ్గింపు	సీసాకు 11 పై.
బి. మామూలు సోడా	హెచ్చింపు	సీసాకు 1 పై.
కరైన్ ఉన్న పానీ యాలు	హెచ్చింపు	సీసాకు 1. 5 పై.
టూత్‌పేస్టు	హెచ్చింపు	100 గ్రా. ట్యూబుకు 30 పై.
టాయిలెట్ సబ్బు	హెచ్చింపు	100గ్రా బిళ్లమీద 4 నుండి 6 పై.
బట్టల సబ్బు	హెచ్చింపు	225గ్రా.బారుమీద 11నుండి12పై.
డిటర్జెంట్లు	హెచ్చింపు	కి. గ్రా. 57 పై.
పరిమళాల టాల్కమ్	హెచ్చింపు	250 గ్రా. మీద రు. 1-69
కిరసనాయిలు	హెచ్చింపు	లీటరు మీద 9.2 పై.
వంట గ్యాసు	హెచ్చింపు	15 కి.గ్రా. సిలిండరు మీద రు. 2-06
అగ్గిపెట్టెలు-		
ఎ. యంత్రాల వాడే రంగంలో	హెచ్చింపు	డజను పెట్టెలకు 20 పై.
బి. కుటీరపరిశ్రమలో	తగ్గింపు	డజను పెట్టెలకు 15 పై.
సి. ఇతరములు	తగ్గింపు	కొద్దిగా
ఫ్లోరసెంట్ ట్యూబులు	తగ్గింపు	(4 అ.) ట్యూబుకు 94 పై.
మామూలు చిన్న బీడీలు	హెచ్చింపు	15 బీడీల కట్ట మీద 1 పై.
మోపెడ్లు	తగ్గింపు	మోపెడ్ మీద రు. 62
స్కూటరు	హెచ్చింపు	స్కూటర్ మీద రు. 265

ఈ క్రింద చూపిన సరుకులో సంవత్సరానికి రు. 5 లక్షల విలువ దాకా అమ్మకం జరిపే చిన్న తరహా విభాగాలు తయారుచేసే ఉత్పత్తుల మీద సుంకం ఉండదు,

ప్రాసెస్డ్ చీజ్. జామ్. ఆరెంజ్ స్క్వాష్. సాస్/కెచప్. పానీయాలు, టూత్‌పేస్ట్. సబ్బులు, డిటర్జెంట్లు, టాల్కమ్ పౌడరు.

ఇదే విధంగానే విద్యుచ్ఛక్తి వాడని కర్మాగారాలు ఉత్పత్తిచేసే బిస్కెట్లు, ప్రాసెస్ చీజ్, సబ్బులు, డిటర్జెంట్ల మీద సుంకం ఉండదు,

పైన ఇచ్చినవి సాధారణ సూచనలు. వివిధ రకాలు/ఉత్పత్తిదార్ల ఎక్స్-ఫ్యాక్టరీ ధరలమీద ఆధారపడి సుంకంలో మార్పులు ఉండవచ్చు, దాని ఫలితంగా స్వల్పంగా పెరిగే అమ్మకం పన్ను, ఆక్ట్రాయ్‌వంటి స్థానిక పన్నులను పరిగణనలోకి తీసుకోలేదు,

ప్రజా ప్రయోజనం దృష్ట్యా జారీచేసినవారు
ఆర్థిక మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం.

DAVP 78/596

పెండ్లిండ్లు

(4 వ పేజీ తరువాయి)

చంద్రయ్య సర్వజనప్రియుడనిపించింది ఆ పెళ్ళికొచ్చిన ఆహూతులనుచూస్తే!

'విశాలాంధ్ర' వివాహం

'విశాలాంధ్ర'విలేఖరి కె.వి. రమణయ్య హైదరాబాదు పోస్టల్ శాఖయందు కె. ప్రభాకర్ గార్ల సోదరుడు శ్రీనివాసమూర్తికి, గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ మద్దాలపల్లి ఆంజనేయశర్మ కుమార్తె పద్మావతికి 9 తేది టి. వి. ఎస్, కళ్యాణ సదన్ లో కళ్యాణం జరిగింది.

శ్రీనివాసమహల్ కళ్యాణం

జనరా కొటాపురూటమి శ్రీ నివాస మహల్ భాగస్తుడు, జిల్లాలో జనతాపార్టీకి మొదట్నుండీ పట్టుగొమ్మగా నిల్చిన పట్టువిడని రాజకీయవాది, స్నేహానికి రాజకీయాలకు ముడిపెట్టని సహృదయుడు శ్రీ పోమిరెడ్డి రాజగోపాలరెడ్డి సోదరుడు శ్రీ పోమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి కుమార్తె నీరజకు; హైదరాబాదు శ్రీ బి. ప్రభాకరరెడ్డి కుమారుడు డాక్టర్ ఆనందకుమారరెడ్డికి 16 తేది కస్తూరిదేవి విద్యాలయంలో పెళ్ళి జరిపించారు.

శివారెడ్డి పెళ్లి

పెళ్లి శివారెడ్డికికాదు; ఆయన కుమార్తె వంయుక్తకు, వరుడు గూడూరు-స్వర్గీయ వలగాటి సుబ్బరామరెడ్డిగారి అబ్బాయి రవీంద్రరెడ్డి. 9 తేది పర్మనెంట్ పండాపీసులో జరిగింది. అందరిపెళ్లిళ్లకుపోయి 'ఉప్పింది బెట్టారు, ఉప్పసప్పంగుంది' అంటూ పద్యాలు చెడికే శివారెడ్డికి తన దాకారానిదే తెలియలేదుపాపం! ఆ ఉప్పిందే పెట్టారు-అయినా ఎంత ఆదరం, ఎంత మర్యాద! తన కుమార్తె వివాహంగూర్చి తానే రాసినపద్యాలు చదవండి- ★



శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డి తనయ- భాగ్య మీనాక్షిదేవి, వీరేపల్లి రామచంద్రారెడ్డి
(వీరి వివాహం 8 తేది నెల్లూరులో జరిగింది.)

పంచాంగం

(4 వ పేజీ తరువాయి)

నవనాయక ఫలం

రాజుగురువు

స్త్రీలు, పురుషులు సత్కర్మ ధర్మపరులు; పాలకులు నీతికోవిదులు. సుభిక్షం సువృష్టి, ప్రజలకు ఆరోగ్య సుఖాలు కలుగుతాయి.

మంత్రిశని

వర్షం, సస్యంమందం. ప్రజలు సాహసికులు, నిత్యం ప్రజా పీడ కల్గును.

సేనాధిపతిశుక్రుడు

సస్య సమృద్ధి, సుభిక్షం, ధరలు, వర్షం అధికం. స్త్రీలు పురుషులు కాపాతురులగుదురు,

సస్యాధిపతికుజుడు

ఎర్రధాన్యం, ఎర్రభూమి హెచ్చుకాలపు పంట శనగ ధనియాలు అధికంగా పలిస్తాయి.

ధాన్యాధిపతిరవి

వర్షం, పంటలు, ధరలు కల్గివుంటాయి.

అర్ఘ్యాధిపతిశుక్రుడు

తెల్లధాన్యం బాగా ఫలించి సమస్త ధాన్యోత్పత్తులు బాగా ఉండి సుఖం, సుభిక్షం, ప్రశాంతి కల్గుతుంది.

మేఘాధిపతి శుక్రుడు

అధికవర్షం, సస్యసమృద్ధి; ఆవులు బాగా పాలు యిస్తాయి.

రసాధిపతి గురువు

వర్షాలు బాగా కురుస్తాయి. వృక్షాలు, సర్వసస్యాలు బాగా ఫలిస్తాయి, ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.

నీరసాధిపతి చంద్రుడు

ముత్యాలు, బంగారం, రత్నాలు, ఆభరణాలు వెలలు కలిగివుంటాయి.

మేష సంక్రాంతి

14-4-1979 తేది ఉ. 7.49 గం.లకు రవి మేష ప్రవేశం. సువృష్టి.

ఆర్ద్రాప్రవేశం

తే 22-6-1979 సాయంకాలం 5 గంటలకు ఆర్ద్రాప్రవేశం, సువృష్టి.

మకర సంక్రాంతి

తే. 14-1-80 రాత్రి 11-45 గంటలకు రవి మకర ప్రవేశం, సంక్రాంతి పురుషుని ఆకారం కం-మూడు తలకాయలు, రెండు ముఖాలు, వాలుగు నోళ్ళు, మూడు కళ్ళు, పెద్ద ద్ద చెవులు, ఎర్రటి కళ్ళు, పొడుగు ముక్కు, ఎనిమిది చేతులు, రెండు కాళ్ళు, నల్లటి ఒళ్ళు, వికృతాకారం. పొడవు నూరు అమడలు, వెడల్పు పన్నెండు ఆమడలు. గాడిద వాహనం: ఈసంక్రాంతి పురుషుని చర్య దేశానికి అరిష్టదాయకం.

సూర్యగ్రహణం

16-2-1980 తేది కేతుగ్రస్త సూర్యగ్రహణం; మధ్యాహ్నం 2-35 గంటలకు పట్టి సాయంత్రం 5 గంటలకు విడుస్తుంది.

శుక్రమౌఢ్యం

21-7-79 మొదలు 1-10-79 దాకా పాశ్చిక శుక్రమౌఢ్యం.

గురుమౌఢ్యం

తే 29-7-79 నుండి 29-8-79 దాకా పాశ్చిక గురుమౌఢ్యం.

కర్తరి

తే 11-5-79 మొదలు 28-5-79 దాకా నిజ కర్తరి,

పుష్కరిణి

తే 22-8-79 సార్ధత్రికోటి తీర్థ రాజసహిత గోదావరి పుష్కరారంభం.

చంద్రగ్రహణ దోషం

తే 13-3-79 మంగళవారం రాత్రి 12-50 గంటలకు పట్టిన చంద్రగ్రహణ దోషంవల్ల తే 13-4-79 వరకు భారతదేశానికి సంక్షోభమయం. ★

నెల్లూరు జిల్లా కోర్టులో
O. P. 227 of 1978

సి. శ్యామలమ్మ —పిటీషనరు
1. యస్.కె. అహమద్ వురఫ్ అహమద్ బాషా వగయిరా —రెస్పాండెంట్లు

యస్.కె. అహమద్ వురఫ్ అహమద్ బాషా, గిడ్డంగివీధి, నెల్లూరు గారికి-

ఈ నెంబరున కాంపెన్‌జేషన్ ఇప్పించమని కోరుచూ పిటీషనర్‌లు దాఖలు చేసిన పిటీషన్‌మీద కోర్టు నోటీసు తుగాను తే 9-4-79 దికి వాయిదా వేయబడినది. గాన సదరు తేది పై కోర్టుకు వుదయం 11 గంటలకు హాజరయి ఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేనియెడల సదరు విషయం మీ పరోక్షమున తీర్మానింపబడును.

—యస్. వి. శర్మ, అడ్వకేటు



జమీన్ రైతు చందా

సంవత్సర చందా	రు 25-00
6 మాసములకు	రు 13-00
విడిప్రతి	రు 00-50

చిత్రాలసంఖ్య పెరిగినా హీరోలకరువు తీరడంలేదు!

తెలుగుసినిమారంగంలోకి తారామణులు తోకచుక్క వేగంతో దూసుకొని వచ్చి ఉజ్జ్వలంగా ఒక వెలుగువెలిగి శాశ్వతంగా తెరమరుగై పోతున్నారు. వారి గ్లామర్ జీవితం మూన్నాళ్ళ ముచ్చటగా మిగిలిపోతున్నది.

కాని ఈ కోవకి హీరోల విషయంలో కన్పించడంలేదు. రెండున్నర తరాలనుంచి ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు సినిమారంగానికి మకుటంలేని మహారాజులుగా ఉన్నారు. అవసరాన్నిమించిన వారి సౌందర్యాన్ని, రాలుతేలి ముదతిల పడిన పాత ముదురు మొహాల్ని, ముప్ఫయి సంవత్సరాలనుంచి చూసి చూసి విసుగెత్తిపోయిన ప్రేక్షకజనాలు ఇంకా వారి సినిమాలను ఆదరిస్తున్నారు. వారి బొమ్మలకు ఊరేగింపులు, సినిమాలకు శతదినోత్సవాలు జరిపి జేజేలు పలుకుతున్నారు. ఏమిటీ విడ్డూరం?

ఈ రెండు మర్రిచెట్లక్రింద విచిత్రంగా ప్రేమ్నాని, మొలిచి మొగ్గ తొడిగిన మరొక రెండు మొక్కలు—కృష్ణ, శోభన్‌బాబు. దాదాపు పదిహేనేళ్ళ క్రింద వీరిద్దరూ సినీ రంగ ప్రవేశం చేసినప్పుడు, ప్రేక్షకులకు వీరిమీద పెద్ద ఆశలు లేవు. వీరు చిత్రసీమలో తారాపథానికి చేరుకోగలరని ఆనాడు ఎవరూ ఊహించలేదు. అయినా ఈ యువనటులు ఒక్కొక్కటి మెట్టే మెల్లగా ఎక్కుతూపోయి అగ్రనటుల తర్వాత అంతటి స్థానం సంపాదించ గలిగారు. ఎన్ని ఎదురుదెబ్బలు తగులుతున్నా, ఆ స్థాయిని నిలుపుకొంటూ వస్తున్నారు.

సినిమా

నటనలో ప్రతిభలో కాకపోయినా, మార్కెట్‌లో మూడవతరగతి హీరోలుగా చలామణి అవుతున్న నటులసంఖ్యమాత్రం కొంచెం ఎక్కువగానే వుంది. కృష్ణంరాజు, మురళీమోహన్, శ్రీధర్, రామకృష్ణ, చంద్రమోహన్, చలం, నరసింహరాజు—వీరందరూ కొద్దో గొప్పో ప్రజలలో గుర్తింపు పొందగలిగారు. వీరిలో కృష్ణంరాజు, చంద్రమోహన్ ప్రతిభావంతులైన నటులు. అప్పుడప్పుడూ, అదీ ఎక్కువగా సొంత చిత్రాలలోనే కన్పించినా, కృష్ణంరాజు మరే ఇతర హీరోకి తీసిపోరు. అందరికన్నా అతడే ఉత్తమ నటుడన్నా అతిశయోక్తి లేదు. చంద్రమోహన్‌లో నటన, గ్లామర్ రెండూ వున్నాయి, కాని, పొడుగరి కాకపోవడంవల్ల సందిగ్ధవిష్కృతి చెల్పుతుంటున్నది. చలం రామకృష్ణ తప్ప మిగతా మూడవశ్రేణి హీరోలు ఇటీవల తెరపై తరచు కన్పిస్తున్నారు.

ఏకోమహాదేంటివ హీరో కమలహాసన్. రెండువైపులా పదునున్న కత్తిలాంటివాడతడు. తమిళ, తెలుగు భాషల్లో ఒక ప్రత్యేక తరహా నటనలో తనకంటూ పోటీలేకుండా గిరాకీ అవుతున్నాడు. రజనీకాంత్ కూడా రెండుభాషల వ్యవహారమే.

ఎంతగా తరచిచూచి, కాగడా పట్టి వెదికినా మన పరిశ్రమలో హీరోగా బ్రతికి బట్టకడుతున్న నటులు ఇంకెవ్వరూ కన్పించటంలేదు. సంవత్సరానికి ఇంచుమించు వందచిత్రాలు నిర్మితమౌతున్న పరిశ్రమలో పట్టుమని పదిమంది నటులుకూడా నిలదొక్కుకోలేకపోవడం విచిత్రంగానే కన్పిస్తున్నది.

అట్లని, ఆంధ్రదేశం నటులకు గొడ్డుపోయిందని అనుకోవడం పొరపాటు. అవకాశం, ప్రోత్సాహం ఇవ్వాలేగాని, ఇప్పటి హీరోలతలదన్నే నటులుఎందరో వున్నారు. కాని, వారికెవరికీ అవకాశాలురావు. ఒకటీ అరా వచ్చినా ప్రోత్సాహం వుండదు.

మద్రాసులో, పూనాలో ఫిలిం ఇన్స్టిట్యూట్ లున్నాయి. అనుభవజ్ఞులు, సమ

—కొరవ 11 వ పేజీలో

అందరూ హేమాహేమీలే—
చిత్రంమాత్రం ఘోరాతిఘోరం!

హేమాహేమీలు

ఒక జమీందారీ కుటుంబానికి చెందిన వజ్రకిరీటాన్ని అపహరించడానికి జమీందారు బావమరిది కుట్రపన్నుతాడు. ఆ కుట్రవల్ల జమీందారు బంధితులౌతారు. అతని చిన్నకొడుకు తప్పిపోతాడు. దివాన్ కుటుంబంకూడా ఛిన్నాభిన్నం అయిపోతుంది. ఈ గొడవంతటికీ మూలకారణమైనవారిని హతమారుస్తానని జమీందారు పెద్దకొడుకు రఘు (నాగేశ్వరరావు) ప్రతిజ్ఞచేస్తాడు; ఈ కార్యసాధనకోసం అతను 'రెడ్‌లయన్' అనే రౌడీముఠాను పెంచి పోషిస్తుంటాడు.

తప్పిపోయిన దివాన్ కొడుకు రాజా (కృష్ణ) కూడా ఇదే ధ్యేయంతో 'నైట్ కింగ్' అని పేరుపెట్టుకొని రంగంలోకి వస్తాడు. జమీందారు బావమరిది కొడుకు (సత్యనారాయణ) వజ్ర కిరీటంకోసం 'బ్లాక్ క్యాట్' పేరుతో మరొక ముఠాను మేపుతుంటాడు. మధ్యలో ఈ పోరాటంలో రఘు హతుడౌతాడు. అదృష్టవశాత్తు ఆ సమయంలో తప్పిపోయిన రఘు తమ్ముడు రామచంద్ర దివాన్ కంటబడగా, అతన్ని తీసుకొనివచ్చి రఘుస్థానంలో నిలుపుతాడు. తర్వాతకూడా ఈ మూడు ముఠాల మధ్య పోరాటం జరుగుతుంది. ఆఖర్లో నైట్‌కింగ్, రెడ్‌లయన్‌లు ఒకరైనట్లు, పిల్లని మట్టుబెడతారు. ఇదీ హేమాహేమీల హేమాహేమీ కథ.

ఈ కథకు అరడజను డ్యూయెట్లు, అరడజన్ల ముష్టియుద్ధాలు జతచేర్చి, మూడు గంటలపాటు నడిపించింది — విశ్వసురాలు విజయనిర్మల.

ఈ సినిమా గురించి ఏం చెప్పాలో అర్థంకావడంలేదు. అంత తికమకగా, గందరగోళంగా వుంది చిత్రం. తెలుగు సినిమాల దౌర్భాగ్యస్థితికి దిగజారుడు తనానికి ఇదొక మచ్చుతునక అనిమాత్రం చెప్పాలి. చిత్రంలో ఏ సన్నివేశంలోను క్రొత్తదనంలేదు. కొన్నిలయితే ప్రేక్షకులు

ప్రసాద్

సహనాన్ని సంజాకొని తింటాయి. ఒకటి రెండు సన్నివేశాలను ఆంగ్లభాషా చిత్రాల నుంచి యధాతథంగా దిగుమతి చేశారు. బ్యాంకు దోపిడీ అప్పుడు జరిగే కార్ల రేసు ఏదో ఇంగ్లీషు సినిమాలోదని సామాన్య ప్రేక్షకులుకూడా సులభంగాను గ్రహించవచ్చు. ఆఖర్లో రైలుప్రమాదంకూడా విశ్వసురాలు సృష్టించింది కాదు.

ఇటువంటి సాహసోపేతమైన, వ్యయభరితమైన సన్నివేశాలని తీయడం చేతకాకుంటే, ఆ శక్తి లేకుంటే, వాటిజోలికి పోకపోవడం ఉత్తమం. కాని ఇట్లా ఇతర చిత్రాల నుంచి కత్తిరింపులు తెచ్చి అతికించి ప్రేక్షకుల్ని మోసగించడం ఎందుకు?

సత్యనారాయణ పాత్రను ఎంతగా

—కొరవ 11 పేజీలో

భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్

ఆస్‌బెస్టాస్ సిమెంట్

డోరియా రేకులు

- ○ మన్నికైనవి
- ○ వాతావరణంవలన చెక్కుచెదరనివి
- ○ అగ్నిని నిరోధించగలవి
- ○ అదా అయినవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్

అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

- ★ M/s ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్సు ట్రంకురోడ్డు నెల్లూరు ఫోన్: 2
- ★ M/s లక్ష్మి ట్రేడింగ్ కో: సంతపేట నెల్లూరు
- ★ M/s రహీం టింబర్ డిపో: రైల్వే గేటుదగ్గర నాయుడుపేట నెల్లూరుజిల్లా
- ★ M/s వాకిచర్ల వీరయ్య, సంతపేట, నెల్లూరు
- ★ M/s దేవిశెట్టి నమ్మాళ్వార్‌శెట్టి కోవూరు నెల్లూరుజిల్లా
- ★ M/s రావ్ అండ్ కుమార్ 9-238 ట్రంకురోడ్డు నెల్లూరు
- ★ M/s సప్తాద్రి ఏజన్సీస్ 608-16 శ్రీనివాస అగ్రహారం నెల్లూరు
- ★ M/s టంగుటూరి గురవయ్య అండ్ కో: కావలి నెల్లూరుజిల్లా
- ★ M/s ఎం. రామకృష్ణారెడ్డి అండ్ కో., గూడ్సుషెడ్డు ఎదురుగా గూడూరు- నెల్లూరుజిల్లా.

ప్రగతి ప్రభవిస్తోంది

నిరంతరం శ్రమించే నిరుపేదల బ్రతుకుల్లో
ఆశాలతలు చిగురిస్తున్నాయి!

ఈ ఏడాది బడ్జెటులో నిరుపేదల సంక్షేమంకోసం
రు. 35 కోట్లు కేటాయించారు.

దీనికితోడు రు. 23 కోట్లు సంస్థాగత
ఆర్థిక సహాయంకూడా తోడపుతుంది.

బహుముఖ సహాయ కార్యక్రమాలతో వీరి జీవితాల్లో
వెనలుబాటు కలిగించే కార్యక్రమాలెన్నో చేపడుతున్నారు.

అందుకే పేదల జీవితాల్లో ప్రగతి ప్రభవిస్తోంది!

డైరెక్టర్ జెనరల్,
సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

నెం. 42 78-79.

ఒంగోలు

(5 వ పేజీ కొరవ)

ఎన్నికల నిండుగా, పసందుగానుండబోతుంది.

అభ్యర్థులనూ పరికిస్తే, ఇందిరాకాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నుకోబడ్డ శ్రీ కరణం బలరామయ్య ఆయన ముఖ్యుడు శ్రీ బండ్ల రామయ్యరెడ్డి పేరు బాగా వినిపిస్తున్నది. గత ఎన్నికలలో మంత్రి శ్రీ బచ్చి నాగేశ్వరరావుకు వ్యతిరేకంగా జోరు దారు పోరాడిన వ్యక్తి శ్రీ రామయ్యరెడ్డి. అయితే ఇప్పుడు ఆయన మంత్రిగారికి సన్నిహితులైనారని, తన అభ్యర్థిత్వానికి ఆయన మద్దతు సంపాదించారని వినికిడి. దీనితో పాటు, కులబలం ద్వారా శ్రీ ప్రగడ కోటయ్య ఆశీస్సులను పొందగలరని చెప్తున్నారు.

శ్రీ కొండా నారపరెడ్డి అభ్యర్థిగా శ్రీ కొండా రామస్వామిరెడ్డి పోటీచేస్తారని చెప్తున్నారు. రామస్వామిరెడ్డికి సమితిలో మంచి పలుకుబడి ప్రాముఖ్యం వున్నాయి. పైగా సమితి ఎన్నికలలో మంచి అనుభవం వుంది. వీటన్నిటికీ తోడు కొండా వారి అభయహస్తం వుండనే వుంటుంది.

వీరందరితోపాటు జిల్లా జనతా నాయకులు శ్రీ పల్లెపోతు సాంబయ్యకూడా ఈ సమితికే ఎన్నుకున్నారు. ఐతే, తన నియోజకవర్గాల నన్నగిల్లి, రామయ్యరెడ్డిగారికి తన అభ్యర్థిత్వం బలిం చేపక్షంలో కాంగ్రెసు వారితో చేతులుకలిపి పోటీనుంచి విరమించుకోవడానికి శ్రీ సాంబయ్య సిద్ధమే నంటారు: ఏదో సామెత చెప్పినట్లు, జనతా వారికి తను గెలవడంకంటే, ఇందిరాకాంగ్రెస్ ఓటమి ముఖ్యమయ్యేట్లుంది. అదే వారి పతనానికి దారి తీస్తుందేమో?

ఒంగోలు మునిసిపాలిటీ-వార్డుల విభజన

ఒంగోలు మునిసిపాలిటీకి సంబంధించి వార్డుల విభజన పూర్తయింది. మునిసిపాలిటీని 27 వార్డులుగా విభజించారు. మొత్తం ఓటర్ల సంఖ్య: 52 వేల 360.

వార్డులలోకూడా రిజర్వేషన్లు చేశారు. 13, 20 వార్డులను స్త్రీలకు, 19, 20 వార్డులను హరిజనులకు, 24 వార్డును గిరిజనులకు కేటాయించారు. మునిసిపల్ కమీషనర్ శ్రీ ఎం. ధర్మారెడ్డి పర్యవేక్షణలో ఈ విభజన జరిగింది.

వార్డుల విభజనకు సంబంధించి అక్కడక్కడ కొంత అసంతృప్తి ప్రబలుతున్నది. ఈ విభజనలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి. వాటిని సానుభూతితో పరిశీలించడం అవసరం. ★

కావలెను

నెల్లూరులో నూతనముగా ప్రారంభించనున్న వ్యాపార సంస్థలో పని చేయుటకు కలిగిన విద్యార్హతలు, అందము, చురుకుదనము యున్న యువతీ యువకులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వివరములకు—
ADVT. BOX NO. 283
ZAMIN RYOT
NELLORE

శ్రద్ధాంజలి

ప్రియమిత్రుడు, మా శ్రేయోభిలాషి



కాకుటూరు భాస్కరరెడ్డిగారి

ప్రథమ వర్ధంతి

తే 6-4-1979 ది సందర్భమున

మా భాష్పాంజలులు ఘటిస్తున్నాము.

మేనేజిమెంటు మరియు స్టాఫ్
శ్రీ ఉమా టింబర్ ట్రేడర్స్
సంతపేట - నెల్లూరు - ఫోన్: 631

బుచ్చి టి. డి. టి.

(6 వ పేజి కొరవ)

ఉంటారు. కొరికాబురాజ్జ బుచ్చి టి.డి.టి. రాధాకృష్ణమూర్తి అవినీతి పనులని ప్రజలకు తెలిసింది కాని: దొంగలుగా చెలామణీఅయ్యే తిమింగలాలు ఎన్నోవున్నాయి. సమితిలో ప్రతిపనిమీద కోడి బనాయించడమే అంతగా పెచ్చు పెరిగిపోయాయి. పాసుపుస్తు చేయడం, లెవీ చేయడం, అరికట్టేందుకు కోయారు. కాయిలు పార్కింగుల సైకిళ్లు, ఇండ్లస్థలాలు, ఇండ్లగ్రాంట్లు, ఇంకా అనేక విధాలైన సంఘ సంక్షేమ కార్యక్రమాలు అనుబంధంగా అమలు జరుగుతున్నాయి. లక్షలకొలది డబ్బు ఖర్చవుతున్నది. పేద వారి సంక్షేమానికి ఉద్దేశించబడిన ఈ నిధులు సమితి అధికార్లు కొల్లగొట్టి తిన డానికి, బలపడడానికి ఉపయోగపడ్డాయి. అనడం కఠినం అనిపించినా, నిజమని చెప్పకతప్పదు. ఎక్కడో ఎవరో నీతి మంతులు, నిజాయితీపరులు ఒకరు అర వుండవచ్చు—ఇది అనుమానమే. అటువంటి వారెవరైనావుంటే, వాళ్ళను పైవ సమూనులక్రింద పరిగణించాలి. ఈ విమర్శలు అట్లాంటివారికి అంటవని మనవి. బుచ్చి సమితి బి. డి. ఒ. ను పట్టుకున్నారని చెప్తుంటే చిన్న ఒకవ్యక్తి అన్నాడు— మా బి డి ఓ ఐదు రూపాయలకుకూడా చేయి చాపుతాడు అని: అంతగా దిగజారి పోయారు, నిస్సిగ్గుగా తయారయ్యారు. సేకరించగలిగితే ఒక్కొక్కరిపైనా ఎంత గ్రంథమైనా దొరుకుతుంది. వాటిసంగతి వివరంగా మరొకసారి చెప్తాము.

సమితులు ఇంత అవినీతి నిలయాలు కావడానికి మాకు రెండు కారణాలు కన బడుతున్నాయి. అవి ఏళ్లపూర్తిగా అధి కార్లు పెత్తనంలోనే వుండడం ఒకకారణం; దానివల్ల వారు అవినీతి పరులుగానేకాదు, నిరంకుశులుగాకూడా తయారయ్యారు. రెండవది— కొందరికి అనధికార రాజకీయ వాదుల అండవుండడం: కొందరు బి.డి.ఓ. లు అనధికార పెద్దల తాబేదార్లుగా, వాని సలుగా వుంటూ వారి స్వంతపనులు చక్క బెడుతూ, తమస్వార్థాన్ని కొనసాగించు కోవడం జరుగుతున్నది. ఎంత చిన్న పనైనా, పదిమందికి సంబంధించిన సర్వా ర్థమైనా నిర్లక్ష్యం చేయడం జరుగు తున్నది అంత దిగజారిపోతున్నారు సమితి అధికారులు. సందర్భంవచ్చినప్పుడుకొన్ని సాదృశ్యాలు వివరిస్తాము.

ఈ దౌర్భాగ్య పరిస్థితి ఇట్లనే కొన సాగవలసిందేనా? ఈ అవినీతి అరికట్టి, సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించబడే నిధులు సద్వినియోగమయ్యే మార్గం చూసే నాథుడు లేడా? సూచనలుచేసినా ఆ ఆశ కనబడటంలేదు. ఐ. ఏ. ఎస్. ఆఫీసర్లు నిష్పాక్షికంగా, కఠినంగా వుంటున్నారు. అటువంటి వారుకూడా ఈ అవినీతిని చూడడంలేదు, పట్టించుకోవడంలేదు. అవినీతిని, అవినీతి పరులను బట్టబయలుచేసి, పరువు తీయక పోతే చేతులు ముడిచిన పరాభవం అనిపిస్తుంది. కాదంటారా? ★

ది నెల్లూరు కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంకి లిమిటెడ్,
నెం, 2319 ది నెల్లూరు.

మహాజనసభ నోటీసు

ఈ బ్యాంకుయొక్క మహాజనసభ (General Body Meeting) 79 ఏప్రిల్ 22 తేది ఆదివారం సా. 4 గంటలకు నెల్లూరు పర్మనెంటు ఫండు ఆఫీసు భవనమున జరుగును. కావున బ్యాంకు సభ్యులందరూ సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరడమైనది.

నెల్లూరు —అరిగెల సుబ్బరామయ్య
3-3-79 అధ్యక్షుడు

పెన్నా కౌసల్యమ్మ మెమోరియల్
చెడుగుడు పోటీలు
నార్తురాజుపాళెం
ఏప్రిల్ 12, 13, 14
తేదీలలో
జిల్లా స్థాయిలో లీగ్‌పద్ధతిలో జరుగును

బట్టల తెల్లని తెలుపుకు




తక్కువ ధరలో
డిలైట్ డిటర్జెంట్ కేక్

లూరెక్స్ (జరి)
శ్రీనాథ్ మెటాలిక్ యార్న్
SREENATH METALLIC YARN
ఎరుపు, ఆకుపచ్చ, బ్లూ, పింక్
అన్నిరంగులు కలిసిన
లూరెక్స్ యార్న్
గ్యారంటీతో దొరకుచోటు
మహేశ్వరి బ్రదర్స్
పోస్టు బాక్సు నెం, 2360
38 42, శ్యాం శేట్ స్ట్రీట్
బొంబాయి-2
గ్రామ్స్: TUNGOIL
ఫోన్: 342070 - బొంబాయి.
వి. పి. పి. ద్వారాకూడ ఆర్డర్లు తీసుకొనబడును.

YUSUFF DRESSES
యూసఫ్ డ్రెస్సెస్
19, జలగం వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు.
PHONE 1896
పలువిధములైన రెడీమేడ్ దుస్తులు, గౌన్లు, మాక్సీలు, మినీఫ్రాక్స్, స్ట్రెచ్‌లాన్, బాబా సూట్స్, మైలేడి బ్రాసియర్స్, లంగాలు, బనియనులు, స్కూల్ యూనిఫారములు, సరికొత్తరకములు అధునాతన డిజైనులలో వివిధ వయస్సులలోనివారికి అందుబాటులో లభించును. కిడ్స్ లుంగీలు, మైలేడి బ్రాసియర్స్ మా ప్రత్యేకత. హోల్ సేల్ ధరలకు లభించును.

ఉత్తర క్రియలు



బొద్దులూరు సుబ్బానాయుడుగారు

తే 25-3-79 ది స్వర్గస్థులైరి.

వారి పెద్దకర్మ

తే 4-4-79 ది రాపూరు తాలూకా, నాగుల వెల్లటూరులో మా స్వగృహమున జరుగును. కాన తెలుపడమైనది.

ఇట్లు,
తమ్ముడు: రమణయ్యనాయుడు
కుమారుడు: వెంకటరత్నం
కోడలు: కోటేశ్వరి
కుమార్తెలు: సుబ్బమ్మ, సుజాత
కామేశ్వరి, విజయలక్ష్మి

సినిమా

(9వ పేజీకొరవ)

త్తులు, మేకప్పులు అయిన కళాకారులచేత ఏటేటా ఎందరో ఔత్సాహిక యువ కళాకారులు శిక్షణ పొందుతున్నారు. కాని ఈ రెండు సంస్థలనుంచి ఇప్పటివరకు చెప్పుకోదగిన నటుడెవ్వరూ పరిశ్రమలో రంగ ప్రవేశం చేయలేదు.

దీని కంతటికీ ఒకటే కారణం. అది అగ్ర నటుల గుత్తాధిపత్యం. సినిమా రంగంలో ఎప్పటికీ తమ మాటే చలామణీ కావాలని, తామే నటులుగా వుండిపోవాలని వారి కోరిక. కొత్త రక్తం పుంజుకొంటే తమ అస్థిత్వానికి ప్రమాదం ముంచుకొని వస్తుందని వారి భయం. ఈ స్వార్థంతో వారు కొత్త నటులను ప్రోత్సాహపరచటం చేయడం లేదు. అగ్రతారలకు తమ విశాల ప్రయత్నిస్తున్నారన్నది జగమెరిగిన రహస్యం. ఈ వృద్ధనటుల కుట్ర వల్లనే తెరపై కొత్త నటులు నిలువ లేక పోతున్నారు. ఎవరు ఎంత గింజుకున్నా, ఇది కాదనలేని సత్యం.

ఈ రోజే ఇల్లా కొనసాగవలసిందేనా? వృద్ధ నటుల రాజ్యం ఇంకా చలామణీలో వుండవలసిందేనా? దీనికొక హద్దు పద్దు వుండనవసరం లేదా? ఇది చలనచిత్ర ప్రముఖులు ఆలోచించవలసిన విషయం.

క్రొత్త నటులను తెరకు పరిచయం చేసిన, చేస్తున్న దర్శకులు లేకపోలేదు. సంపూర్ణ రామాయణం క్రిందట సి. పుల్లయ్య (పద్మశ్రీ పురస్కారం) నుంచి అనుర్తి, అంతకు ముందు దాసరి నారాయణరావు వంటి దర్శక ప్రముఖులు ఎప్పటికప్పుడు కొత్త నటులను తెరకు పరిచయం చేస్తున్నారు. కాని వారెవ్వరూ రెండో చిత్రంలో కన్పించడం లేదు (కొన్ని మినహాయింపులున్నప్పటికీ) అగ్ర నటుల మర్రి నీడ క్రింద యువ నటుల చిత్ర జీవిత జ్యోతి మసకై మసిగై మాసిపోతున్నది.

గిరిబాబు ముద్దుమువ్వలు

నటుడుగా పేరుపొంది ప్రవేశించి, నిర్మాతగా పరిశ్రమలో నిలదొక్కుకుంటున్న గిరిబాబు మూడో చిత్ర నిర్మాణం తలపెట్టారు. మొదటిచిత్రంతోనే మంచిపేరు తెచ్చుకొన్న యువదర్శకుడు కె. వాసు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ముద్దుగా 'ముద్దుమువ్వలు' అని పేరు పెట్టారు. షూటింగు ఏప్రిల్ ఆరవ తేదీన గిరిబాబు సొంత పల్లెటూరు రావి నూతలపాడులో మొదలౌతుంది. చాలా కాలం తర్వాత కవిత ఈ చిత్రంలో నటించబోతున్నది. శ్రీధర్, చంద్రమోహన్ ఇతర తారాగణం ముఖ్యులు. ఈ చిత్రానికి శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు పాటలు వ్రాస్తున్నారు.

20 కోట్లతో అశోక చక్ర

కోటిరూపాయలతో ఒక చిత్రం నిర్మించడం మనకు సంబంధించినంత వరకు పెద్ద సాహసం. అటువంటిది ఒక భారతీయ నిర్మాత 20 కోట్ల ఖర్చుపెట్టి సినిమా తీయటమంటే చాల్ల దుస్సాహసమేనని పత్రిక ప్రముఖ హిందీ నిర్మాత ఓ. పి. రల్హాన్ ఈ సాహసానికి ఒడిగట్టారు.

సుప్రసిద్ధ చరిత్ర పురుషుడు అశోక చక్రవర్తి చరిత్ర ను రల్హాన్ హిందీ, ఇంగ్లీషు భాషలలో తెరకెక్కిస్తున్నారు. దీనికి కథ రాయటానికి పదిమంది సుప్రసిద్ధ చరిత్రకారులను రల్హాన్ ఉపయోగించుకొన్నారు. ఈసినిమా కోసం ఆయన బొంబాయిలో 'అశోకా సిటీ' పేరిట ఒక పెద్ద సెట్టు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో లక్షమంది నటులు, మూడొందల ఏనుగులు, వెయ్యి ఒంటెలు, గుర్రాలు, గాడిదలు నటిస్తాయట. ఒక్క కత్తులు, డాలుల సైన్యం

నుంచి 60 వేలమంది సైనికులను తీసుకుంటారట. ఇంత భారీచిత్రంలో నటించడానికి అశోకపాత్రకోసం ఇంకా అన్వేషణ జరుగుతూనేవుంది. ఎవరో ఆ అదృష్టవంతుడు!

మరికొన్ని వార్తలు

యువదర్శకుడు కె. విశ్వనాథ్ శంకరాభరణం పేరిట కొత్తచిత్రం మొదలుపెట్టబోతున్నారు. ఈ చిత్రాన్ని పూర్తిగా సాంప్రదాయ సంగీత ప్రధానంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు కె. వి. మహదేవన్.

* * *

ఎన్. టి. ఆర్. తో కె. రాఘవేంద్రరావు నిర్మిస్తున్న కొత్తచిత్రంలో శ్రీదేవి కథానాయికగా నటిస్తున్నది. సత్యనారాయణ, గుమ్మడి, ముక్కామల ఇతర నటులు. మాటలు: జంధ్యాల, పాటలు: వేటూరి.

* * *

ఏదాదికి ఒకటే అయినా, చక్కటి చిత్రాలను అందిస్తున్న నిర్మాత కృష్ణంరాజు ఇప్పుడు 'ఏకాలనేత్రాలు' నవలను సినిమాగా తీస్తారట. ఈ నవలపైన చాలాకాలం నుంచి సినిమాప్రముఖుల కన్నుపడిపున్నది. ఏమైనప్పటికీ అది ఇంతకాలం తెరమరుగున పడిపోయింది. కృష్ణంరాజు దానికి మోక్షం ఇప్పిస్తున్నారు. శుభం.

★

చిత్రసమీక్ష

[9వ పేజీకొరవ]

భరిస్తూ వస్తుంటాడు. అంతేగాను బెదిరించి దర్శకురాలు. అతనిచేత ఏ తెలివితేటను, గాలిని ఉంగ్రదించిలాగా ఏదీ చెయ్యలేదు కోరిగా వుంది. ఆఖర్లో రఘుబాబు వేషంలో వున్న రామచంద్రయ్య (నాగేశ్వరరావు) చేత హెలికాప్టర్ సీట్లు చేయించడం అనవసరం. అతడు సిగరెట్ కూడా త్రాగడం చేతకాని పల్లెటూరి పైడు. అటువంటివాడు అకస్మాత్తుగా హెలికాప్టర్ తోలడం ఎల్లా సాధ్యమన్న సంగతి దర్శకురాలు ఆలోచించినట్టులేదు. శుభంపలకబోయే ముందు కృష్ణని సి. ఐ. డి. ఇన్స్పెక్టర్‌గా పరిచయం చేయడం దేనికి? అసలు కథ అంతటికీ మూలమనదగిన పన్నిపేశమే అరుచికరంగా, అసంతృప్తిగావుంది. రఘుబాబు చనిపోయిన తర్వాత, దివాన్జీ (గుమ్మడి) శ్రీరామచంద్ర వున్న కుగ్రామానికి ఎందుకు వస్తాడో, ఎట్లా వస్తాడో దర్శకురాలికే ఎరుక. అతను ఆ పల్లెకు రావడానికి ఏదో ఒక బలమైన కారణం చూపించకుండానే, ఇద్దరినీ కలపడం ఏమాత్రం సబబుగా లేదు. ఇట్లా తరచి చూచి విమర్శించుకుంటూ పోతే చిత్రంలోని కృత్రిమత్వాన్ని ఎంతైనా ఎత్తిచూపవచ్చు. దర్శకత్వంలోని పసిగట్టదగిన లోపాన్ని ఎంతైన చెప్పకోవచ్చు.

పాటల్లో ఒకటి రెండు ఇంపుగా వున్నాయి, రమేష్‌నాయుడు సంగీతం కొంచెం కృతిమించిందేమోననిపిస్తుంది. మహారథి మాటలుమాత్రం మహామోహంగా వున్నాయి. ఫోటోగ్రఫీ అయినా బాగుందా అంటే అదీలేదు.

నాగేశ్వరరావు ఏలాగైనా కన్పించాడు. అయితే ఆయన క్రేజ్ సినిమాలకు ఏమాత్రం తగదని ఈచిత్రం నిరూపిస్తుంది. ఏమైనా నాగేశ్వరరావు వంటి ప్రసిద్ధనటుడు అంగీకరించదగ్గ పాత్ర కాదిది. కృష్ణ నటనలో ప్రత్యేకత లేదు. ఇట్టింటి దీనస్థితైన పాత్ర అయినా, సత్యనారాయణ బాగానే నటించారు. విజయనిర్మల నటన, ఆమె దర్శకత్వం వున్నట్టేవుంది. చిత్రంలోకల్లా చెప్పుకోదగింది ఇదొక్కటే. ఆమె రూపం నటన రెండూ బాగున్నాయి.

★

సంస్మరణ



జననం: 16-8-1930
నిర్యాణం: 15-4-1978

కావిం శెట్టి శేషయ్య
(మేనేజర్ - పంచాయతీరాజ్)

అమృత ప్రేమానురాగాలు అందించి
అనుక్షణం అన్నిటా ప్రోత్సాహపరచి
మా మేలుకోరిన ఆ సౌజన్యమూర్తి
మా జీవితాలకు ఆదర్శజ్యోతి.
నిరంతరం
తలవనివిధంగా ఆ జ్యోతి
శాశ్వతంగా మాకు కనుమరుగై
పరమాత్మను చేరువై
(4-4-79 తెలుగు తిథుల ననుసరించి)
నేటికి తొలిసంవత్సరం గడిచిపోతుంది
మిత్రులకు, ఆప్తులకు, బంధుహితులకు,
మార్గదర్శకమైన పూజ్య మా తండ్రిగారిని
ప్రథమ వర్ధంతి సందర్భమున
సంస్మరిస్తూ..

—కుమార్తెలు—
నిర్మల, నీరజ
మూలాపేట - నెల్లూరు

అమ్మబడును

కావలిలో, కో-ఆపరేటివ్ కాలనీలో 10-32-3, ఇంటినంబర్, 12 అంకణముల మిద్దెయిల్లు, 31 అంకణముల ఖాళీ స్థలము, మంచినీళ్ల బావి. పండ్లచెట్లు గల ఇల్లు విక్రయింపబడును.

ఆంజనేయమ్మ
కేరాఫ్- యస్. రాధాకృష్ణయ్య
సబ్ పోస్టుమాస్టర్, రావూరు

కావలి డి. ము. కోర్టులో
ఇ. పి. 75/76 యస్. సి. 530/64
పొన్నూరు లక్ష్మయ్య —డిక్రీహోల్డరు
1. అల్లోటి రమణమ్మ, 2. ఆ. నాగేశ్వరమ్మ, 3. ధనుంజయరావు —రెస్పాండెంట్లు
2, 3 మైనర్లు అయినందున కోర్టుగార్డియన్ శ్రీ పి. రమణారెడ్డి, సాకిన- అల్లిమడుగు మజరా, తెల్లగుంట, కావలి తాలూకా.

ఈ క్రింద వివరించిన ప్రతివాదుల హక్కు, అనుభవముగల ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి కోర్టులో వేలం వేయబడు తే 21-4-79 ది పగలు 10 గంటలకు యీలు ఉద్యోగాగిన ఉత్తర్వు అయివున్నది. గనుక ఆ దినం యీలం వేయబడును. కావలసినవారు యీలంలో పాటలు పెట్టుకోవచ్చును.

—షెడ్యూలు—

కావలి తాలూకా, అల్లిమడుగు మజరా, తెల్లగుంట గ్రామంలో ప్రతివాదులకు హక్కు అనుభవముగల 142 నెం. పట్టా దాఖలా సర్వే నెం 105/2 పూర్తి విస్తీర్ణం య 1-89 సెంట్లు అనగా .765 హెక్టార్లు గల మాగాణిభూమి.

వారి ధ్రయం: రూ 1500-00
అమీనా ధ్రయం: రూ 11340-00

—యం. వెంకటనారాయణయ్య,
అడ్వకేట్, కావలి

విడవలూరు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

ఆర్. సి. నెం. 10/79.   తే 12-3-79.

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా విడవలూరుగ్రామ పంచాయతి కార్యాలయములో ఈక్రిందిపనులు చేయుటకు సీలువేసిన టెండర్లు 10-4-79 తేది మంగళవారం సాయంత్రం 4 గంటలకు కార్యనిర్వహణాధికారిచేగాని లేదా వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడును. అదేరోజు హాజరైన టెండరుదారుల సమక్షములో 4-30 నిమిషములకు పరిశీలించబడును. ప్రతిటెండరుదారు ప్రతిపనికి నిర్ణయించిన ధరావత్తు చెల్లించి రశీదును టెండరుతోటి జతపరచి పంపుకొన వలయును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళల కాలములో తెలిసికొనవచ్చును.

వ. నెం.	పనివివరములు.	ఎస్టిమేటు	ధరావత్తు
1.	దామారు రామకృష్ణయ్య యింటి మొదలు పొలుపూరు రోడ్డువరకు మట్టిరోడ్డువేయుట (స్మశానందొంక)	2000	00
2	నారసం వెంకటరమణయ్య యింటిమొదలు పైపాటి కృష్ణయ్య యింటివరకు మట్టిరోడ్డు వేయుట	500	75
3.	నారసం కృష్ణయ్య యింటిమొదలు యనేటి వెంకటేశ్వర్లు యింటివరకు మట్టిరోడ్డువేయుట	1130	57
4.	మడపర్తి పోలయ్య యింటివద్ద డ్రైనేజి నిర్మించుట	2000	00
5.	బాలకృష్ణారెడ్డి యింటివద్ద కాలువకు తూములు నిర్మించుట	1400	70
6.	గుమ్మపాటి గోపాలరెడ్డి యింటివద్ద డ్రైనేజికి రిపేర్లుచేసి నిర్మించుట	1800	90
7.	లడపాల గోవిందరెడ్డి యింటినుండి గంపల సుబ్బరాయుడు యింటివరకు డ్రైనేజి కట్టుట	3200	160
8.	నిడిగుంట వెంకటయ్య బోరువద్దనుంచి కాల్వవరకు డ్రైనేజీ నిర్మించి ప్లాటుఫారం కట్టుట	5000	250
9.	యనేటి సూర్యనారాయణ యింటిమొదలు మలిదీవివరకు గ్రావల్‌రోడ్డు వేయుట	5000	250
10.	పెళ్ళూరు రామసుబ్బయ్య యింటిమొదలు చిన్న బోరుప్లాటుఫారం మరియు హైస్కూలు రోడ్డువరకు డ్రైనేజి నిర్మించుట	2800	140
11.	మడపర్తి వెంకటరత్నం యింటినుండి దాసరి పీరయ్య యింటివరకు డ్రైనేజి కట్టుట	4500	225
12.	పెళ్ళూరు రాఘవయ్య యింటినుంచి శేఖరెడ్డి (క్వారప్ప) వరకు గ్రావల్‌రోడ్డు వేయుట	4500	225
13.	షేక్ మస్తాన్ యింటినుండి దక్కా వెంకట స్వామి యింటివరకు గ్రావల్‌రోడ్డు వేయుట	3000	150
14.	పూండ్ల శేఖరరెడ్డి యింటిమొదలు గంపల సుబ్బరాయుడు యింటివరకు గ్రావల్‌రోడ్డు వేయుట	2000	00
15.	లడపాల గోవిందరెడ్డి యింటినుంచి నడిమూల కోటారెడ్డి యింటివరకు గ్రావల్‌రోడ్డు వేయుట	1800	90
16.	గవర్నమెంటు ఆస్పత్రినుండి హైస్కూలు వరకు గ్రావల్‌రోడ్డువేయుట	4500	225
17.	జెంజం వెంకయ్య యింటినుండి పాలం సుబ్బరామిరెడ్డి ఇంటివరకు గ్రావల్‌రోడ్డు వేయుట	3000	150
18.	పెళ్ళూరు రామసుబ్బయ్య యింటినుండి హైస్కూలువరకు గ్రావల్‌రోడ్డువేయుట	1500	75
19.	మడపర్తి వెంకటరత్నం యింటిమొదలు దాసరి పీరయ్య యింటివరకు గ్రావల్‌రోడ్డు వేయుట	2000	00
20.	గోర్లా శంకరయ్య యింటివద్ద బోరుకు ప్లాటుఫారంతోట్ డ్రైనేజి నిర్మించుట	1100	55
21.	రామమందిరంవద్ద బోరువెల్లు నిర్మించుట	2400	120
22.	పందిళ్ల బాలకోటయ్య యింటివద్ద బోరువెల్లు నిర్మించుట	2400	120
23.	దాసరి రమణయ్య యింటినుండి మిరియాల వెంకురెడ్డి యింటివరకు డ్రైనేజి నిర్మించుట	700	35
24.	ఆర్. సి. సి. తొట్టెతొట్లు వప్పుడుచేయుట	—	50

సూచన:— 21, 22, 23 మరియు 24 పనులకు తప్ప మిగతి టెండర్లు గల పనులకు (కలెక్టరు పంచాయతీరింగ్) నెల్లూరువారు ఆహార పథకముక్రింద గోధుమలు నియ్యం 50% కాంటన్ చేసినయెడల గోధుమలు నియ్యం ఇవ్వబడును. మరియు 50% పంచాయతి నిధులనుంచి కాంట్రాక్టరుగా ఇవ్వబడును.

—సి. రాధాకృష్ణమూర్తి బి. ఎ.
కార్యనిర్వహణాధికారి,
విడవలూరుగ్రామ పంచాయతి, కోవూరుతాలూకా, నెల్లూరుజిల్లా

జిల్లావార్తలు

(5వ పేజీకొరవ)

మానుం ఇంట్లోని ఆడవాళ్ళకి ప్రక్క యింటిలోని ఆ ముస్లిం యువతికి లోగడ ఏదో తగువు జరిగిందట. ఆ సంగతి తెలియగానే మానుం, అతనికొడుకు కలసి ఆ అమ్మాయి భర్త ఇంట్లోలేని సమయం చూసి తుంగా కొట్టి వదిలిపెట్టారట. ఆత్మ కూరు పోలీసులు వారిద్దరినీ అరెస్టుచేసిన తర్వాత బెయిలుమీద వదిలిపెట్టారు.

ఈ గొడవ ఎస్. పి. గారి దృష్టికిరూరా తీసుకపోయామని అయితే మానుం ప్రొద్దుటూరికారి కాబట్టి, పలుకుబడి ఉప యోగించి తప్పించుకో జూస్తున్నాడని ఆ యువతి భర్త మరొక విజ్ఞప్తి పత్రిం పంపారు.

బాధ్యత కలిగిన ప్రభుత్వోద్యోగులు కూడా ఇటువంటి ఆచారాలకు పాల్పడు తుంటే ఇక సామాన్యులను అనుకోని లాభమేముంది? ఇటువంటి అంబోతులను ఊరిమీద వదలడం మంచిదికాదు. ఎస్. పి. గారు స్వయంగా శ్రద్ధతీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

కావలి లారీప్రమాదం— ఇద్దరి మరణం

కావలి తాలూకా గౌరవరం వద్ద 28తేది ఉదయం నెల్లూరునుండి వస్తుంటిన ఆయిల్ టాంకర్ (ఏ పి ఎస్ 2421) ఒక దున్న పోతుల బండిని వెనకనుంచివచ్చి గుద్దింది. బండ్లో ప్రయాణిస్తుందిన ఎస్. కోటేశ్వర రావు, ఏలూరి సుబ్బయ్య అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే చనిపోయారు దున్నపోతులుకూడా చచ్చాయి. బండి నుగ్గు నుగ్గయిపోయింది. టాంకరుడ్రైవరు పేక్ మస్తాన్‌ను పోలీసులు అరెస్టుచేశారు.

కోవూరు కాలేజి వార్షికోత్సవం

కోవూరు కాలేజి వార్షికోత్సవం 17 తేది ఎమ్మెల్యే శ్రీ పెళ్లకూరు రామచంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగింది విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ వి. ప్రసాద్ స్వాగతం చారు. ఆమీనాభైలు శివారెడ్డి శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు మాట్లాడారు. కలెక్టరు శ్రీ టి. గోపాలరావు, డి.ఇ.వో. శ్రీ రవి ప్రిన్సిపల్ శ్రీ వెంకటసుబ్బయ్య పాయాంలో కళాశాలలో విద్యాస్థాయి, వైతిక విలువలు పెరిగాయని ప్రశంసించారు.

నాయుడుపేట నేత్రశిబిరం

నాయుడుపేట లయన్స్ క్లబ్బు వారు 9 తేది నుంచి 18 తేదిదాకా ఉచితనేత్ర శిబిరం నిర్వహించారు. చివరిరోజున లయన్స్ అధ్యక్షుడు శ్రీ జి. మాధవ నాయుడు అధ్యక్షతవహించిన సభలో, లయన్స్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ సి. వి. కృష్ణయ్య ఆపరేషన్లు చేసుకున్నవారికి అద్దాలు, దుప్పట్లు పంచిపెట్టారు.

జిల్లాకలెక్టరు శ్రీ టి. గోపాలరావు ప్రసంగిస్తూ నేత్ర శిబిరాలతో పాటు కుటుంబనియంత్రణ శిబిరాలు కూడా ఏర్పాటు చేయమని కోరారు. ఎస్. వి. మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీమతి సావిత్రి నాయుడుపేటలో తొలిసారిగా నేత్ర శిబిరం నిర్వహించిన లయన్స్‌ను ప్రశం సించారు. ఈ శిబిరంలో ఆపరేషన్లుచేసిన డాక్టర్ మునలప్ప—ప్రతితాలూకా కేంద్రం లోనూ కంటివైద్యులను నియమించాలని; కంటిజబ్బులను నిర్లక్ష్యం చేస్తున్న పేద సాదలకు వైద్యసాయం చెయ్యాలని సూచించారు. డి. ఎం. ఓ. డాక్టర్ డి. భాస్కరరావు సేవాసంస్థలు కుటుంబ సంక్షేమ శిబిరాలు నిర్వహిస్తే వైద్య సిబ్బంది వగైరా సహాయం అందజేస్తా మన్నారు. రోటరీ అధ్యక్షుడు డాక్టర్ ఎ. ఆనందమూర్తికూడా ప్రసంగించారు. పౌరుత శ్రీ వి. పార్థసారధిరెడ్డి స్వాగ తించారు; చివర్న శ్రీ కె. వి. సుబ్బారావు వందనాలు చెల్లించారు.

సాధారణంగా నాయుడుపేటలో స్తబ్దుగా చైతన్యరహితంగా ఉంటుంది. పదిమంది కలిసి ఒక మంచిపని, ఒక సేవాకార్యం తలపెట్టడం అన్నది అరుదుగాకానీ జరగ దక్కడ. అటువంటి నాయుడుపేటలో లయన్స్ ఉచితనేత్ర శిబిరం నిర్వహించడ మంటే అదొక 'గుడ్‌బిగినింగ్' అనే అనాలి.

జవహర్ భారతి సన్మానాలు

కావలి జవహర్ భారతి సాంస్కృతి కోత్సవాలు చాలాకాలం తర్వాత మళ్ళీ ఈసారి ప్రశాంతవాతావరణంలో జరగడం విశేషమే. 6 తేది నుండి 8 దాకా జరిగిన ఈ ఉత్సవాల్లో ఎట్లాంటి పొరపొచ్చాలూ పొడచూపకపోవడం కొత్తప్రిన్సిపాల్ శ్రీ వై. వి. రంగనాయకులు కార్యదక్షతకు నిద ర్శనం.

6 తేది ప్రారంభసభలో అధికారభాషా సంఘాధ్యక్షుడు శ్రీ వందేమాతరం రామ చంద్రరావు ముఖ్యఅతిథి. విద్యార్థులు దేశభాషలమీద, దేశసంస్కృతిమీద అభి మానం పెంచుకోవాలని ఆయనన్నారు. సినీనటుడు శ్రీరంగనాథ్ సభను అధ్యక్షించి స్త్రీయుకవితాగానంచేసి ప్రేక్షకుల్ని ఆశ్చర్య చకితులనుచేశారు. నటి శ్రీమతి జమున విద్యార్థినులు తయారుచేసిన వస్తువుల ప్రద ర్శనను ప్రారంభించింది.

7 తేది ఉదయం నిరుద్యోగసమస్యపై చర్చజరిపారు. శ్రీ జి. చంద్రశేఖర్ నిర్వ హించిన ఈ గోష్ఠిలో ఎం. నటరాజన్, వై. వి. చలపతిరావు, ఆర్. సుందరరాజు, తుమ్మల గోపాలకృష్ణయ్య, కొందరు విద్యార్థులు పాల్గొన్నారు. సోషలిజం ఒక్కటే నిరుద్యోగసమస్యకు పరిష్కార మంటూ విద్యార్థులు వెలిబుచ్చిన అభిప్రా యాన్ని అందరూ అంగీకరించారు. కళాశాల ఆర్థికశాఖవారి చిత్రప్రదర్శనాన్ని ఏ. జి. సెంటర్ లెక్చరర్ శ్రీవాండ్ బాషా ప్రారం భించారు. ఆ సాయంకాలం కలెక్టరు శ్రీ టి. గోపాలరావు అధ్యక్షతన సినీదర్శకుడు శ్రీ సింగీతం శ్రీనివాసరావు, గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, రిటైర్డ్ లెక్చరరు శ్రీ డి. ఎన్. ప్రకాశం, సంఘ సేవకుడు శ్రీ లవణం దంపతులను సత్క రించారు.

చివరిరోజున ఉదయం మహిళావిభాగం వారు సరోజనీనాయుడు శతజయంత్యు త్సవం జరిపారు. శ్రీమతి హేమలత లవణం సమాజంలో తరతరాలుగా స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలను, వాటి నివా రణకై రామమోహన్‌రాయ్, కందుకూరు, గాంధీజీ, సరోజనీనాయుడు వంటి మహనీ యులు చేసిన సేవను వివరించారు. సాయం కాలం శ్రీ ఎన్. వి. భుజంగరాయశర్మ రాసిన 'చండాలిక' నృత్యనాటికను మద్రాసు కూచిపూడి ఆర్ట్స్ అకాడమీవారు, శ్రీ వెంపటి చినసత్యం పర్యవేక్షణలో కన్నులపండువుగాప్రదర్శించారు. అందులో కుమారి శోభానాయుడు అద్భుతంగా అభిన యించింది. ఆమెకు కాలేజి తరఫున శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్వర్ణకంకణం బహూకరించారు; శ్రీ ఇంద్రగంటి హనుమ చ్ఛాస్త్రీ అభినందించారు.

ఈ ఉత్సవాల్లో నిర్వహించిన ఇంటర్ కళాశాల నాటకం పోటీల్లో గూడూరు కాలేజీవారి 'ఊరుమ్మడిబ్రతుకులు' కు ప్రథమ బహుమతి వచ్చింది. ★

ఉత్తరక్రియలు



అత్తిపల్లి సరస్వతమ్మగారు

24-3-79 తేది స్వర్గస్తురాలైనది. వారి కర్మక్రతువులు ఏప్రెల్ 3, 4 తేదులలో బుచ్చిరెడ్డిపాళెంలో జరుగును.

— ఇట్లు —

కుమారుడు—కోడలు : అత్తిపల్లి వెంకట్రామరెడ్డి, ఉష

అల్లుళ్ళు—కూతుళ్ళు : బెజవాడ పాపిరెడ్డి, ప్రమీలమ్మ
నిడిముసిలి రామసుబ్బారెడ్డి, సుబ్బమ్మ
అత్తిపరపు వెంకటేశ్వరరెడ్డి, ప్రసూనమ్మ

ఉత్తరక్రియలు



మా తండ్రిగారైన

కొండా వెంకటనారాయణశ్రేష్ఠిగారు

21-3-79 తేది ఉదయం గం. 8-00 లకు స్వర్గస్తులైనారు.

తే 4-4-79 ది శిలోద్వాసన
తే 5-4-79 ది పొత్తర్లు
తే 6-4-79 ది వైకుంఠ సమారాధన

వింజమూరులో మా స్వగృహమునందు జరుగును.

— ఇట్లు —

కుమారులు

కొండా లక్ష్మీనారాయణ, హరనాథగుప్త,
సత్యనారాయణ, చంద్రమౌళి.

ఉత్తరక్రియలు



జననం : 15-1-1889
మరణం : 24-3-1979

గొట్టిగుండాల వెంకట్రామరెడ్డిగారు

24—3—79 తేది శనివారం స్వర్గస్థులైరి.

వారి ఉత్తరక్రియలు

తే 7—4—1979 ది శనివారం విరువూరు. మా స్వగృహములో జరుగును.

కాన తెలుపడమైనది.

—ఇట్లు,—

భార్య- తులశమ్మ, మరదలు- లక్ష్మమ్మ

కుమారులు : పెంచలరెడ్డి, అంకిరెడ్డి, వేణుగోపాలరెడ్డి, మధుసూదనరెడ్డి.

కోడళ్ళు : లక్ష్మమ్మ, శ్రీలక్ష్మమ్మ, బుజ్జమ్మ, ధనలక్ష్మమ్మ.

కుమార్తెలు : వాడా జయలక్ష్మమ్మ, పాలపాటి పెంచలలక్ష్మమ్మ, సురే వనజాక్షమ్మ.

మేనల్లుళ్ళు: వాడా సుందరరామరెడ్డి, ఎద్దుల పెంచలరెడ్డి, అల్లుళ్ళు: కె. వి. రఘునాథరెడ్డి.

సురే వెంకటసుబ్బారెడ్డి. మనుమళ్లు, మనుమరాళ్లు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)